జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ బుధవారం 18 ఫిబ్రవరి 2026 సంపుటి : 01 సంచిక : 27 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై
# చర్యలు తీసుకుంటాం



- సాఫ్ట్ వేర్ సమస్య వల్ల అసెంబ్లీ సమావేశాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయన్న అయ్యన్నపాత్రుడు
- వైసీపీ వాళ్లు గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు
- సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని అయ్యన్నపాత్రుడు వ్యాఖ్య

**విశాఖపట్నం**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ... సాఫ్ట్ వేర్ సమస్యే దీనికి కారణమని చెప్పారు. టెక్నికల్ సమస్య వచ్చినప్పుడు ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీ వాళ్లు ఎలాంటి రాజకీయమైనా చేస్తారని... గతంలో ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవని... ఇప్పుడు వైసీపీ వాళ్లు వెనక నుంచి గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని - మిగతా3లో



## వికసిత్ భారత్ 2047
# లక్ష్యం ఇదే!

- ప్రపంచంలోని టాప్-3ఏఐ
- సూపర్ పవర్స్‌లో భారత్- అదే మా టార్గెట్
- "ప్రపంచంలోని 3 అగ్రశ్రేణి ఏఐ సూపర్ పవర్లలో భారతదేశం ఉండాలి
- వికసిత్ భారత్ 2047 దిశగా సాగుతున్న భారత ప్రయాణంలో ఏఐ ఒక విప్లవాత్మక అవకాశాన్ని సూచిస్తుంది
- ఏఐని వ్యూహాత్మకంగా, జాగ్రత్తగా వినియోగించుకోవడం ద్వారా లోతైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించవచ్చు

## మోదీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం

- ఏఐ సమ్మిట్‌లో నిర్వహణ లోపం వల్ల దేశానికి తలవంపులు
- డిజిటల్ ఇండియా సదస్సులో నగదు చెల్లింపులా?
- బెంగళూరు టెక్ సమ్మిట్‌ను చూసి నేర్చుకోండి
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ విమర్శలు



## విశాఖకు చేరిన 65 దేశాల
# నౌక దళాలు

- వైజాగ్ వేదికగా ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ
- హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు
- రెండవది 2016లో విశాఖలో జరిగింది



**విశాఖపట్నం**

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకకు విశాఖ వేదిక అయింది. సాహస విన్యాసాలకు, స్నేహపూర్వక దేశాల మధ్య పరస్పర సహకారానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలకు విశాఖ సాగర తీరం ముస్తాబైంది. నేవీ ప్రతినిధులు, నౌకలు, సబ్ మేరియన్లు, ఎయిర్ క్రాఫ్ట్ లు ఒక్కచోట చేరి నిర్వహించే సమీక్షను ఐఎఫ్ఆర్ అంటారు. స్వతంత్ర భారతదేశంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ ఒక పెద్ద ఈవెంట్ ఇది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం విశాఖపట్నం చేరుకున్నారు. రాష్ట్రపతికి గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్వాగతం పలికారు. మనదేశంలో మొదటి ఐఎఫ్ఆర్ 2001లో ముంబైలో నిర్వహించారు. రెండవది 2016లో విశాఖలో జరిగింది. 2026లో మూడవ ఐఎఫ్ఆర్ ను కూడా విశాఖపట్నంలో నిర్వహిస్తూ మన దేశం ఆతిథ్యమిస్తోంది. ఈనెల 15 నుండి - మిగతా3లో

# నిందితుడిని వదిలిపెట్టేది లేదు



- కుటుంబానికి భరోసా
- మదనపల్లె ఘటన... బాలిక తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు
- మదనపల్లె బాలిక హత్యపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం
- బాలికపై అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానం
- నిందితుడిని కఠినంగా శిక్షిస్తామన్న హోం మంత్రి అనిత

**అమరావతి**

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఏడేళ్ల బాలిక దారుణ హత్యకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఆయన బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి పరామర్శించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. మదనపల్లెలో మూడు రోజుల క్రితం అదృశ్యమైన ఏడేళ్ల బాలిక, చివరకు శవమై తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, బాలిక మృతదేహాన్ని ఎదురింట్లో గుర్తించారు. ఆ ఇంట్లో నివసించే కులవర్ధన్ అనే వ్యక్తిపై అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటన తెలియగానే స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బాలిక కుటుంబ సభ్యులు, స్థానికులు మదనపల్లె-కదిరి బైపాస్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో వాహనాల - మిగతా3లో




## పాఠశాలల్లో రూ.1000 కోట్లతో
# మౌలిక సదుపాయాలు

- వైసీపీ హయాంలో తెచ్చిన జీవోతో ప్రభుత్వ స్కూళ్లకు బాలల దూరం
- వన్ క్లాస్ -వన్ టీచర్ పాఠశాలలను 33శాతానికి పెంచాం
- శాసనసభలో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్

**అమరావతి**

గత ప్రభుత్వం 2019--24 నడుమ జీవో 117 తేవడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక జీవో 117 రద్దుచేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ...గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి - మిగతా3లో




## ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికలు!

- వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలకు మార్చి రెండు లేదా మూడో వారంలో నోటిఫికేషన్!
- తమిళనాడు, అసోం, కేరళ, బంగాల్ అసెంబ్లీ గడువు మే నెలలో ముగియనుంది



## ఫ్రాన్స్ సహాయంతో ఎవరెస్టుపైకి వెళ్లగలిగే హెలికాప్టర్ తయారు చేస్తాం

- భారత్‌లో తయారయ్యే హెలికాప్టర్లు ప్రపంచమంతా ఎగుమతి అవుతాయి
- క్లీన్ ఎనర్జీ, స్పేస్ వంటి రంగాల్లో భారత్, ఫ్రాన్స్ కలసి పనిచేస్తాయి
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో భేటీలో మోదీ



## తెలుగు రాష్ట్రాల్లో ముస్లిం ఉద్యోగులకు శుభవార్త

- రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంట ముందుగా సెలవు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు జారీ చేసిన ఉత్తర్వులు
- తెలంగాణలో ఉర్దూ పాఠశాలల సమయాల్లో మార్పులు
- అత్యవసర సేవలు మినహా అందరికీ వర్తింపు
- ప్రార్థనల కోసం ఈ వెసులుబాటు కల్పించిన ప్రభుత్వాలు



## భారత్‌లో డ్రోన్ల విప్లవం.. 38 వేలు దాటిన రిజిస్ట్రేషన్లు

- భారత్‌లో 38,500 దాటిన రిజిస్టర్డ్ డ్రోన్ల సంఖ్య
- 39,890కి చేరిన డీజీసీఏ సర్టిఫైడ్ రిమోట్ పైలట్లు
- 'స్వామిత్వ' పథకం కింద 3.28 లక్షల గ్రామాల్లో డ్రోన్ సర్వేలు పూర్తి

# పాపం... కొణతాల..

**విశాఖపట్టణం :** సీనియర్ మోస్ట్ లీడర్. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పేరున్న నేత.. గతంలో ఓసారి మంత్రి అయ్యారు. గత రెండేళ్లుగా అమాత్య యోగంపై తెగ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆయన అంచనాలు తలకిందులు అవుతూ వస్తున్నాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆ పొలిటీషియన్ తన స్టైల్‌ను మార్చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పుడున్న పొలిటీషియన్లందరి కంటే ఆయన చాలా సీనియర్. ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పేవారు. 1989లోనే ఫస్ట్ టైమ్ కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత అదే సీటు నుంచి మరోసారి ఎంపీ అయ్యారు. ఇక 2004లో ఎమ్మెల్యే అయి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఐదేళ్లు తన హవా నడిపించారు కొణతాల. ఇక 2009లో ఓడిపోవడంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ ఎత్తు పల్లాలు చూడాల్సి వచ్చింది. అప్పుడు గనుక కొణతాల గెలిచి ఉండి ఉంటే రాజకీయం వేరేగా ఉండేదని చెప్తుంటారు. 2009లో ఓటమితో పదిహేనేళ్ల పాటు పొలిటికల్‌గా చాలా ఇబ్బందులను ఫేస్ చేశారు కొణతాల. అయితేనేం 2024లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలిచి మరీ కొణతాలకు సీటు ఇచ్చారు. అలా ఆయనకు తిరిగి ఎమ్మెల్యేగా చాన్స్ దక్కింది. అయితే ఒకప్పుడు విశాఖ జిల్లాలో సింగిల్ హ్యాండ్ గణేష్‌లాగా హవా నడిపించిన కొణతాల..ఇప్పుడు అందరిలానే ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చింది. కానీ బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం అయ్యో..అంత పెద్ద నాయకుడు ఇలా ఉండిపోయారేంటన్న చర్చ కూడా నడుస్తుంది.అయితే ఇప్పుడు జనసేనలో సీనియర్ మోస్ట్ లీడర్లలో అనకాపల్లి జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ ఒకరు. ఈ క్రమంలో విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర పాలిటిక్స్‌పై పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి దక్కుతుందని అంతా ఊహించారు. పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిగా ఉన్నారాయన. ఆ సామాజికవర్గానికి 25 ఏళ్ల క్రితం చివరి సారిగా మంత్రి యోగం దక్కింది. మళ్లీ ఇంతవరకూ ఆ ఛాన్స్ రానే లేదు. దాంతో విశాఖలో అనేక నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చూపించగల గవర సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ అది ఎందుకో కుదరలేదు.ఇక ఈ ఏడాది మధ్యలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దాంతో అనకాపల్లి జిల్లా నుంచి కొణతాల రామకృష్ణకు జనసేన కోటాలో మంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీకి మరో మంత్రిపదవి దక్కితే అది నాగబాబుకు ఇస్తారనే చర్చ ఉండేది. అయితే ఒకే కులానికి ..ఒకే కుటుంబానికి అన్ని పదవులు



ఇచ్చారన్న విమర్శలు ఫేస్ చేయాల్సి వస్తుందని జనసేన అధినాయకత్వమే..నాగబాబును మంత్రి చేయాలనుకున్న డెసిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు చెబుతుంటారు. దీంతో బీసీల నుంచి కీలక నేతకు మంత్రి పదవి ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జనసేనలో ఉందని అంటున్నారు. పైగా గోదావరి జిల్లాల తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనకు మంచి బలం ఉంది. ఆరు ఎమ్మెల్యే సీట్లను ఇక్కడ ఆ పార్టీ గెలుచుకుంది. ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొణతాలకు మంత్రి పదవి ఇవ్వొచ్చన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మంత్రి పదవి రేసులో కొణతాల ఉన్నారని చర్చ జరుగుతున్న వేళ..బడ్జెట్ సమావేశాలలో ఆయన ఏకంగా సీఎం చంద్రబాబు ఫ్యామిలీ మొత్తాన్ని పొగిడేశారు. చంద్రబాబు, లోకేశ్‌ను మాత్రమే కాదు భువనేశ్వరి, బ్రాహ్మణి, ఆఖరికి దేవాంశ్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు కొణతాల. ఒకే కుటుంబంలో అందరూ ప్రతిభావంతులే అని కొణతాల చెప్పుకొచ్చారు. ఈ మధ్య ఆ కుటుంబంలోని వారంతా వివిధ రంగాల్లో సత్తా చాటి అవార్డులు అందుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరదీశారు. అయితే ఉన్నట్లుండి ఆయన చంద్రబాబు కుటుంబాన్ని మొత్తం పొగిడేయడం హాట్ టాపిక్ అవుతోంది. పైగా జనసేన ఎమ్మెల్యేగా ఉంటూ టీడీపీ వారి కంటే ఎక్కువగా బాబు కుటుంబాన్ని కొణతాల పొగడటం వెనక మంత్రి పదవి కోరికలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది.కొణతాలకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది పవన్ నిర్ణయమని..కొణతాల చంద్రబాబును పొగిడింది మంత్రి అందుకోసమేనన్న ప్రచారం సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా తన పొలిటికల్ ట్రాక్ రికార్డ్ లో ఎప్పుడూ రెబల్ స్టార్‌గా ఉన్న కొణతాల..గతంలో ఎప్పుడూ ఇంతలా ఎవరినీ పొగడలేదన్న చర్చ మాత్రం ఆసక్తికరంగా మారింది.

# రోజుకో ఏడుగురు ఎమ్మెల్యేలతో భేటీ

**విజయవాడ :** పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో సమస్యలు ఏంటి.?ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది. ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజక వర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారటగత ప్రభుత్వ హయాంలో సీఎం



అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుం డిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్.. కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు

# దోమలపై హైటెక్ యుద్ధం

**కర్నూలు :** ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు.దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌లో భాగంగా తొలుత ముందుగా నిర్ణయించిన కొన్ని ప్రాంతాలలో ఐవోటీ పరికరాలు ఏర్పాటు చేస్తారు. ఈ పరికరాలు ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. ఫిరమోన్ సాయంతో ఈ ప్రత్యేక వాసన వచ్చేలా అధికారులు వీటిని రూపొందించారు. దీంతో దోమలను ఇవి సులువుగా ఆకర్షిస్తాయి. దీని ద్వారా ఆ ప్రాంతంలో దోమల సాంద్రత ఎలా ఉంది.. అవి ఏ జాతి దోమలు, వాటి లింగం ఏంటనే వివరాలను ఈ ఐవోటీ పరికరాలు గుర్తిస్తాయి. ఈ సమాచారాన్ని వెంటనే సెంట్రల్ డ్యాష్ బోర్డుకు పంపిస్తుంది. ఈ డ్యాష్ బోర్డు.. ఏఐ సాయంతో ఈ వివరాలను విశ్లేషించి.. ఆ ప్రాంతంలో దోమల తీవ్రత ఎలా ఉందనే దానిపై అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఆ తర్వాత దోమల నియంత్రణ కోసం డ్రోన్ల సాయంతో మందులను పిచికారీ చేసేలా ప్రణాళికలు రచించారు.మరోపతి తిరుపతిలో దోమలు అధికంగా ఉండే 250 హాట్‌స్పాట్లు గుర్తించారు. వీటిలోని కొన్ని ప్రాంతాలలో జాప్ ట్రాపులు, ఐవోటీ సెన్సార్లు ఏర్పాటు చేయనున్నారు. 20 లక్షలతో నాలుగుచోట్ల ఈ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే తిరుపతిలో ఈ పనులను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. ఈ నాలుగుచోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా తిరుపతి మొత్తం ఈ సేవలు విస్తరించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను తిరుపతితో పాటుగా విశాఖ, విజయవాడ, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాల్లో అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

## విశాఖకు చేరిన 65 దేశాల నౌక దళాలు

-మొదటిపేజీ తరువాయి

26 వరకు భారత్ దేశంలో అతి పెద్ద ఇఫర్ మరియు మిలన్ సంయుక్త సమీక్ష, విన్యాసాలు జరగనుంది. 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యుద్ధనౌకల సమీక్ష చేయనున్నారు. మంగళవారం మీడియాతో ముందస్తు సమీక్షా నిర్వహించడం జరిగింది.నౌకల పెరేడ్ ను పరిశీలిస్తారు. 71 నౌకలు ఆరు వరసల్లో బారులు తీరుతాయి. ఇందులో 19 విదేశీ నౌకలు, 45 భారత నౌకా దళం, కోస్ట్ గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు ఉంటాయి. 65 దేశాల నుండి నౌక దళాలు పాల్గొంటున్నాయి. 2026 లో ఏకంగా మిలాన్ తో పాటు అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష (ఐఎఫ్ఆర్), భారత సముద్ర నౌకాదళ చర్చా గోష్టి కూడా జరుగుతోంది. ఇందులో 65 దేశాలు పాల్గొనడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. నావికా బలాన్ని చాటేలా మిలాన్. దేశ నావికా బలాన్ని చాటేలా మిత్ర దేశాలతో బంధం పెంచేలా మిలాన్ నిలుస్తోంది. ఈసారి భారతదేశం మిలాన్--2026 కు అధ్యక్షత వహిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖ బీచ్ రోడ్ లో సిటీ పెరేడ్ జరగనుంది. తొలిసారిగా 1995లో అండమాన్ నికోబార్ రాజధాని పోర్టు బ్లెయిర్ లో కేవలం నాలుగు దేశాలతో " . నాడు 'లుక్ ఈస్ట్ పాలసీ' ప్రారంభమైంది. ఇండోనేషియా, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్ దేశాలు భారత ఆధ్వర్యంలో సంయుక్త విన్యాసాలు చేపట్టాయి. తర్వాత 2022లో విశాఖ తీరాన జరిగిన'మిలాన్' లో మొత్తం 39 దేశాలు పాల్గొన్నాయి. 2024లో అతిపెద్ద ఎడిషన్ గా 51 దేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ విన్యాసాల్లో భారత్ ప్రతిష్టాత్మకమైన యుద్ధ విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐ ఎన్ ఎస్ విక్రమాదిత్యలు పాల్గొనడం విశేషం. అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర ప్రముఖులు పాల్గొనున్నారు. అలాగే భారత నావికాదళం నిర్వహణలో జరిగే ఈ ఈవెంట్ కు ప్రపంచ నలుమూలల నుంచి నావికులు హాజరవుతున్నారు.

## పాఠశాలల్లో రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలు

-మొదటిపేజీ తరువాయి

ఏర్పడింది. అంతేకాకుండా పాఠశాల విద్యాభివద్ధిలో వన్ క్లాస్ – వన్ టీచర్ విధానం చాలా కీలకమైంది. గతంలో 3శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ – వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33శాతానికి పెంచాం. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అంది, పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయి. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చాం. ఏపీలో 5స్టార్ రేటింగ్ ఉన్నవి లేవు. 40శాతం 1,2లో స్టార్ లో ఉన్నాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నది ప్రజాప్రభుత్వ లక్ష్యం. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత మాపై ఉంది. ఎక్కడ క్లాస్ రూమ్స్ అవసరం ఉందో, అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయి. బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ. వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుంది. 2014--19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు చేపడతామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటాం

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. సభకు హాజరుకాని వైసీపీ సభ్యుల గురించి మాట్లాడుతూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత విధులను సక్రమంగా నిర్వహించని ఎమ్మెల్యేలను ప్రజలు రీకాల్ చేయాలని అన్నారు. సభకు రాకుండా జీతభత్యాలు తీసుకోవడం సరికాదని చెప్పారు. విధులకు హాజరుకాని ఉద్యోగులకు జీతం కట్ చేస్తారని... ఆ నిబంధన ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. చాలా దేశాల్లో రీకాల్ విధానం ఉందని... మనది ప్రజాస్వామ్య దేశం కావడంతో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తోందని స్పీకర్ తెలిపారు. సభ్యులు అసెంబ్లీకి రావడమే కాదు... సభలో ఎన్ని గంటలు, నిమిషాలు కూర్చున్నారో కూడా ఈ వ్యవస్థ ద్వారా నమోదవుతోందని తెలిపారు

## నిందితుడిని వదిలిపెట్టేది లేదు

-మొదటిపేజీ తరువాయి

రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

హోం మంత్రి వంగలపూడి అనిత కూడా బాలిక కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పారు. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, బెయిల్ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పెద్దల భరోసాతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించి, బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించేందుకు అంగీకరించారు.

## డిజిటల్ అటెండెన్స్ శాసనమండలిలో ఎందుకు లేదు?: బొత్స సత్యనారాయణ

శాసనసభలో డిజిటల్ అటెండెన్స్ వ్యవస్థను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ వ్యవస్థను శాసనమండలిలో ఎందుకు అమలు చేయడం లేదని వైసీపీ సభ్యుడు బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ... ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టతను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, జంతువుల కొవ్వు కలిపారని ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవాలు తేలాలని సుప్రీంకోర్టు సిట్ నియమించిందని చెప్పారు. దర్యాప్తులో కొన్ని ఆశ్చర్యకర విషయాలు, ప్రజలు జీర్ణించుకోలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. టాయిలెట్లలో వాడే కెమికల్స్ లడ్డూలో కలిపారని సీఎం మాట్లాడటం దురదృష్టకరమని, చంద్రబాబు అధికార దాహంతో ఏ స్థాయికైనా వెళతారని బొత్స విమర్శించారు. చంద్రబాబు దోపిడీపై ఎంతవరకైనా పోరాడతామని స్పష్టం చేశారు.

## 3 రకాల మెంబర్ షిప్‌తో జనసేన

**విజయవాడ :** జనసేన పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించేందుకు సరికొత్త సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో పార్టీలో మూడు రకాల సభ్యత్వ వర్గాలను నిర్ణయించింది. జనసేన పార్టీ తన శ్రేణులను మూడు విభాగాలుగా విభజించింది. మొదటి వారిని ఉద్యమి గా పిలుస్తారు. వీరు పార్టీపై నమ్మకం, అభిమానంతో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారు. రెండవ కేటగిరీకి చెందిన వారిని సాధక్ అని పిలుస్తారు. వీరు కేవలం సభ్యులుగానే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తూ, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఇక మూడవ కేటగిరీలోకి ప్రధాతలు వస్తారు. వీరు పార్టీకి వివిధ రూపాల్లో ఆర్థికంగా లేదా మేధోపరంగా అండగా నిలుస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు.సభ్యత్వ నమోదు ప్రక్రియను పారదర్శకంగా మరియు సులభంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ డిజిటల్ పద్ధతులను అవలంబిస్తోంది. ప్రతి సభ్యుని వివరాలను ఆన్‌లైన్ డేటాబేస్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా, భవిష్యత్తులో వారికి ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను అందించాలని పార్టీ భావిస్తోంది. ముఖ్యంగా యువతను ఈ ఉద్యమి–సాధక్–ప్రధాత ' విధానం వైపు ఆకర్షించడం ద్వారా పార్టీలో జవాబుదారీతనం పెరుగుతుందని నాయకత్వం ఆశిస్తోంది.ఏపీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామం, వార్డులో జనసేన జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. సాధారణ సభ్యుల నుండి నాయకుల వరకు వారి పనితీరు , అంకితభావాన్ని బట్టి ఈ వర్గీకరణలో గుర్తింపు లభిస్తుంది. ఈ నూతన విధానం ద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు, క్రమశిక్షణతో కూడిన రాజకీయ వ్యవస్థను నిర్మించాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు.

## వేడంగి హైస్కూల్ పదవ తరగతి విద్యార్ధులకు స్టడీ మెటీరియల్ పంపిణీ.

### పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టి నవీన్ వితరణ.




**పాలకొల్లు. ఫిబ్రవరి 17. ప్రజా జ్యోతి.** పోడూరు మండలం వేడంగిలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 10వ తరగతి చదువుతూ మార్చి నెలలో పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 24 మంది విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి, విజయవాడ లోని స్టేట్ టీచర్స్ యూనియన్ ఆఫీస్ ఇన్ చార్జి అయిన కొట్టి నవీన్ యస్ యస్ సి స్టడీ మెటీరియల్ పుస్తకాలను పెన్నులను పాఠశాల ప్రధా నోపాధ్యాయులకు అందచేశారు. కొట్టి నవీన్ అందచేసిన స్టడీ మెటీరియల్ ను మంగళవారం పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీ రామచంద్రరావు మాట్లాడుతూ నవీన్ తన గ్రామ విద్యార్థుల ఉన్నతిని కోరుతూ స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు విద్యార్థులంతా ఇప్పటి వరకూ చదువుకున్న పాఠ్య అంశాలతో పాటు ఈ స్టడీ మెటీరియల్ ను వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. విద్యా కమిటీ సభ్యులు బొలిశెట్టి విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తన గ్రామంలోని హైస్కూల్ నందు చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని వారికి మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు 3000 రూపాయలు విలువైన స్టడీ మెటీరియల్ పుస్తకాలను, రెండేసి పెన్నులను విద్యార్థులందరికీ అందజేయడం అన్నారు ప్రశంసనీయమన్నారు. విద్య కమిటీ సభ్యులు తోట నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి అటు పాఠశాలకు ఇటు తల్లిదండ్రులకు గర్వకారణం కావాలన్నారు ప్రతిభ చూపిస్తున్న విద్యార్థులను ప్రోత్సాహించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యా కమిటీ సభ్యులు చెల్లబోయిన వెంకటరత్నం ఆకుమర్తి శ్రీనివాసరావు గణేశుల స్వాతి పోదూరి శేషారత్నం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు, పుస్తక పంపిణీ కేంద్రం నిర్వాహకులు కొట్టి రామం ఉపాధ్యాయులు డి సత్యనారాయణ డి వెంకటేశ్వరరావు పి చంద్రశేఖర రావు వేమ గోవిందరావు ఎన్ పరమేశ్వరి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి సీపీఎం డిమాండ్...



**పోరుమామిళ్ల, అర్బన్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండల పరిధిలోని జగనన్న కాలనీల్లో నివసిస్తున్న పేద ప్రజలకు వెంటనే మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎంపీడీవో కార్యాలయంలో ఏవోకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భైరవ ప్రసాద్ మాట్లాడుతూ.. గుంటూరు బాపనయ్య కాలనీ, జీబీ నగర్ కాలనీల్లో వందలాది పేద కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే అక్కడ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులకు వెంటనే డోర్ నంబర్లు కేటాయించి, ఇంటి పన్ను చెల్లించుకునే అవకాశం కల్పించాలని కోరారు. కాలనీల్లో నాణ్యమైన మంచినీటి సౌకర్యం కల్పించాలి. వీధి దీపాలు, విద్యుత్ కనెక్షన్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి. వర్షాకాలంలో ఇబ్బందులు కలగకుండా సిమెంట్ రోడ్లు నిర్మించాలి. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే తమ ఉద్దేశమని, అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి వర్ధంతి సందర్బంగా నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.




**దువ్వూరు/మైదుకూరు, ఫిబ్రవరి17 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన మాజీ వి.యమ్.కీ.శే నారుపల్లె జయ రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ, మాజీ సొసైటీ డైరెక్టర్ కీ.శే నారుపల్లె గంగమ్మ ల నాలుగవ కుమారుడు మాజీ ఉపసర్పంచ్ కీ.శే.నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి మంగళవారం మొదటి వర్ధంతి సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి భార్య నారుపల్లి పద్మావతి, కుమారులు మాజీ సర్పంచ్ నారుపల్లె జయ చక్రధర్ రెడ్డి, తరుణ్ కుమార్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు సహకారంతోమైదుకూరు పరిధిలో ని బస్టాండు ,ఆలయాల వద్ద ఉన్న వృద్ధులు నిరాశ్రయులకు 50 మందికి నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అన్నం, పప్పు, స్వీటు, వడియాలు రసం పెరుగువాటర్ బాటిల్, అందించి వారి ఆకలి తీర్చడం జరిగింది. కీ.శే.నారుపల్లె వేణుగోపాల్ రెడ్డి ఆత్మ శాంతించాలని దేవుని కోరుకుంటున్నానుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ బృందం, బాలనాగిరెడ్డి, ఆర్ బి వెంకటరెడ్డి, తుమ్మల రాజేష్ కుమార్ రెడ్డి, ఇరగంరెడ్డి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మురికి నీరుకు దారేది...?

### డ్రైనేజీ నిండి, రోడ్డు పై ప్రవహిస్తున్న మురికి నీరు

### కూటమి ప్రభుత్వంలో శాశ్వత పరిష్కారం జరిగేనా?

**దువ్వూరు, ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో డ్రైనేజి వ్యవస్థ చాలా అధ్వానంగా తయారైంది. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద డ్రైనేజీ నిండి మురికి నీరు రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. పాదచారులకు, వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారింది. గతంలో జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి, ప్రభుత్వ స్థలం ఎంత వరకు ఉందొ, సరిహద్దులు వేయండి అంటూ అప్పటి తహసీల్దార్ కి తెలిపారు. కానీ రెవిన్యూ సిబ్బంది నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహారించారు. ఆర్ ఉ బి అధికారి హద్దులు కోసం తహసీల్దార్ వినతిపత్రం ఇచ్చారు, కానీ రెవిన్యూ సిబ్బంది తూ తూ మంత్రంగా సర్వే చేశారు. అటూ పంచాయతీ వారు, ఇటు ఆర్‌డబి అధికారులు మనకెందుకు అన్నట్లు ఉన్నారు. గత ప్రభుత్వం లో నాయకులు మాటలకే పరిమితం అయ్యారంటూ, ఈ కూటమి ప్రభుత్వంలో అయినా శాశ్వతం పరిష్కారం జరుగుతుందో, లేదోని మండలం ప్రజలు ఆలోచనలో పడ్డారు. ఎటువంటి ప్రమాదాలు జరగక ముందే త్వరగా అధికారులు, నాయకులు శాశ్వత పరిష్కారం చూపాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.





రోడ్డు మధ్యలో వెళ్తున్న వాహనాల దృశ్యాలు

## పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ




**ఎటపాక, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** పిల్లల ఆరోగ్య పరిరక్షణ కు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మంగళవారం ఎటపాక మండలంలో ఘనంగా నిర్వహించారు. "ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది విశేష స్పందన వ్యక్తం చేశారు. పిల్లలు మరియు కిశోర బాలల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలు తలెత్తి వారు నీరసంగా మారుతారని వైద్యులు తెలిపారు. అంతేకాకుండా శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు కలగవచ్చని, చదువులో వెనుకబడే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల చిన్న వయసులోనే నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు. మండలంలోని గౌరీదేవిపేట, నెల్లిపాక, లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రలను పంపిణీ చేశారు. ఈ మాత్ర ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు. గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్యాధికారి శ్రీదేవి నేతృత్వంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు చేతుల మీదుగా పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీదేవి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం దేశ భవిష్యత్తుకు పునాది అని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలకు తప్పనిసరిగా డీవార్మింగ్ మాత్ర వేయించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున మాత్ర వేయించుకోలేని పిల్లలకు ఫిబ్రవరి 24న నిర్వహించనున్న మాప్-అప్ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ 400 మి.గ్రా. మాత్రను అందజేయనున్నట్లు వైద్యాధికారులు వెల్లడించారు. ఒక్క పిల్లవాడు కూడా మిగలకుండా అందరికీ మందులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు. పిల్లల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం మండలవ్యాప్తంగా సానుకూల స్పందనతో సాగింది.

## ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోండి

### --మండల విద్యాశాఖ అధికారులు




**చాగలమర్రి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యా అధికారులు ఎ. శేష శయనా రెడ్డి మరియు న్యామతుల్ల తెలిపారు. మంగళవారం వారు మాట్లా డుతూ..విద్యా హక్కు చట్టం 2026-27 విద్యా సంవత్సరానికి, ఉచిత విద్య హక్కు చట్టం 2009 కింద.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,వర్గాల పిల్లలకు ప్రైవేట్ బడుల్లో 25 శాతం ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఉచిత విద్య అందించనున్నారు. ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు పాఠశాల ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆదాయం, కుల, నివాస, రేషన్, జనన, ఆధార్ వంటి ధృవ పత్రాలు అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు ఏ పాఠశాల అన్న విషయం చరవాణికి సందేశం వస్తుందని తెలిపారు. మరింత సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800425899 కు సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు తెలియ జేయడం జరిగింది.

## అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి



**చాగలమర్రి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలం డి వనిపెంట గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు గోపాల్ తండ్రి బాల నరసింహుడు సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అక్కడికి వెళ్లి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ భూమా కుటుంబం టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది.

## విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం




**కనిగిరి ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి :** కనిగిరి పట్టణంలోని పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, అలాగే ఎన్?డిపిఎస్? చట్టం ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షలు గురించి క్లుప్తంగా విద్యార్థులకు క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లు డ్రగ్స్ వైపు తీసుకెళ్లే విధానంపై విద్యార్థులకు మార్గదర్శనం ఇవ్వడం జరిగింది. మాదక ద్రవ్యాల వినియోగం విద్య, భవిష్యత్ కెరీర్ మరియు కుటుంబంపై కలిగించే ప్రతికూల ప్రభావాలను వివరించడం జరిగింది. పాఠశాల మరియు పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని ఏ అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలియజేయాలని సూచించడమైనది. గంజాయి, గుట్కా, సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దీర్ఘకాలిక ఆరోగ్యపరమైన ప్రమాదాలపై అవగాహన కల్పించడమైనది. పొగాకు ఉత్పత్తుల వల్ల క్యాన్సర్, గుండె జబ్బులు, మానసిక సమస్యలు వస్తాయని వైద్యులు డాక్టర్ వెంకట ఫణి, డాక్టర్ ప్రియర్షనందా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గుడ్ హెల్ప్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో గ్రీన్స్ కల్టివేషన్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం




**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి (ఎస్ కె పి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లులో ప్రధానమంత్రి ఉచ్చితర్ శిక్ష అభియాన్ స్కీం లో భాగంగా రెండు రోజులపాటు మైక్రో గ్రీన్స్ కల్టివేషన్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరిగింది. ఈ కోర్సులో దాదాపుగా 70 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని కోర్సు పూర్తి చేశారు. కోర్సు పూర్తి చేసిన వారందరికీ మంగళవారం సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ మైక్రో గ్రీన్స్ లో ఉండే పోషక విలువలను మరియు ప్రస్తుత సమాజంలో మైక్రో గ్రీన్స్ కు ఉండే ప్రాముఖ్య తను తెలియజేశారు. పీఎం ఉష కోఆర్డినేటర్ ఏ. రవిశంకర్ శర్మ మాట్లాడుతూ మైక్రో గ్రీన్స్ కల్టివేషన్ వల్ల కలిగే లాభాల ను మరియు మైక్రో గ్రీన్స్ ను లాభసాటి వనరుగా ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వివరిం చారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా వచ్చిన ఎరిస్ ఆగ్రో ప్రతినిధి డి. శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఏ ఏ మైక్రో గ్రీన్స్ ను ఎంచుకోవాలి, ఎంచుకున్న వాటిని ఏ విధంగా పెంచాలి, వాటికి కావాల్సిన సామాగ్రిని ఏ విధంగా సమకూర్చుకోవాలి మరియు మైక్రో గ్రీన్స్ ను ఎలా మార్కెటింగ్ చేయాలనే విష యాలను క్షుణ్ణంగా విద్యార్థు లకు వివరించారు. కార్యక్రమ నిర్వాహకులు ఎం. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ కోర్సు కు చాలా మంచి స్పంద న లభించింది. విద్యార్థులంద రూ చాలా ఆసక్తిగా పాల్గొన్నా రని తెలియజేస్తూ ఈ కార్య క్రమంలో భాగమైన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏసి కోఆర్డినేటర్ బి. జమీలా బిబి, డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ బి. వాణిశ్రీ , ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 2024లోని ఫలితాలు 2029లో రిపీట్ అవ్వాలంటే నాయకులు ప్రజల్లో ఉండాలి





### - గుంతకల్లు టిడిపి మండలం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** మంగళవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు టిడిపి మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి మరియు అబ్జర్వర్ రేష్మ పర్వీన్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో 10,11,12,13 వార్డులలోని కౌన్సిలర్లు ఇన్చార్జి బూత్ కన్వీనర్ కో కన్వీనర్ అను బంధ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడు తూ 2024 లోని ఫలితాలు 2029లో మళ్లీ రావాలంటే ప్రతి ఒక్క నాయకులు వార్డులలోని ప్రజలతో మమేకమై ఎల్లప్పు డూ అందుబాటులో వారి సమస్యలను తీర్చేఎలా ఉండాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెట్టింపు సంక్షేమంతో పాటు పారిశ్రామిక పెట్టుబడులతో అభివృద్ధిలో కూడా దూసుకెళ్తు న్నారు. 2024 లో వైసీపీ ప్రభుత్వం కి ఉన్న 50వేల ఓట్ల మెజారిటీని తొక్కి 6, 500 ఓట్లు మెజారిటీతో మన ప్రియతమ నేత గుమ్మనూరు జయరాం ని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామని. వార్డులలో ఎవరికి స్థానిక ఎన్నికల్లో స్థానం వచ్చిన అవార్డులోని నాయ కుల, కార్యకర్తలు అంతా కలిసి గెలిపించుకునే బాధ్యత మన అందరిదీ. కష్టపడిన వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు గుర్తింపు ఇస్తుంది. మై టిడిపి యాప్ ద్వారా మీరు పాల్గొనే ప్రతి కార్యక్రమాన్ని షేర్ చేయం డి అధిష్టానం వరకు అది చేరు తుంది అని అన్నారు. 2024లో కూటమి ప్రభుత్వా నికి మెజారిటీ రావడానికి కారణాలు మరియు మరింత మెజారిటీ పెరగడానికి వచ్చే స్థానిక ఎన్నికలలో గెలుపొంద డానికి ఎలాంటి కార్యక్రమాలు చేయాలో వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, టిడిపి పట్టణ అధ్యక్షులు ముక్కన్న గారి గుణశేఖర్, సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు గుజిరీ మహమ్మద్ ఖాజా, షేక్ పజ్లు, నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, అంజి, ఎల్లప్ప, హనుమంతు,ఆనంద రెడ్డి, అశోక్ కుమార్, అంజలీ దేవి మరియు వార్డు ఇన్చార్యులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# సంక్షేమం-గంగార్పణం

### సిపిఐ మండల కార్యదర్శి శివయ్య...

**కోవెలకుంట్ల. (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరీ =17 ) (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజా సంక్షేమాన్ని మరిచిందని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య అన్నారుమంగ్లవారంసిపిఐ కార్యాలయంలో శివయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది అన్నారు ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు నిధులు కేటాయించక పోవడాన్ని చూస్తే ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజా సంక్షేమానికి నీళ్లు వదిలేసినట్లుగా ఉందని వారన్నారు యువతకు నిరుద్యోగ భృతి మహిళలకు 1500 అమలు కాలేదని విమర్శించారు ఒకవైపు గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి వి బి జి రామ్ జి అనే చట్టాన్ని తీసుకొచ్చి ఉద్దేశపూర్వకంగా రాష్ట్రాలపై భారం మోపుతున్న గతంలో 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి 10% నిధులు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఉండేవి . కానీ వీ బిజీ రాంజీ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60% గా చట్టాన్ని తీసుకొచ్చింది ఇది కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాల పైన ఆర్థిక భారం పెంచడమే అయినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్లు ఈ చట్టం పైన ఏమి మాట్లాడకపోగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఈ పథకానికి నిధులు కేటాయించకపోవడం కార్మికులకు పొట్టలు కొట్టడమేనని వారన్నారు ప్రమాద వశాత్తు గానో దురదృష్టంగానో ఇంటి యజమాని ని కోల్పోయిన మహిళలకు 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు వృద్ధాప్య వితంతు పెన్షన్ల కోసం ఆశలతో ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ 4000 పెంచినందుకు అప్పుడు యావత్ ప్రజానీకం అభినందించింది కానీ నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న మహిళలు వృద్ధులు వికలాంగులు నిరాశపడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం వీటిపై శ్రద్ధ ఉంచి అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి సిపిఐ మండల సమితి సభ్యులు కుల్లాయి స్వామి ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు మతేష్ పాల్గొన్నారు




# భారతరత్న కర్పూరి ఠాకూర్ 39 వ వర్ధంతి నివాళులు అర్పించిన : ప్రజా సంఘాలు

**గోపవరం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేలు పట్టణం లో భారతరత్న, జననాయక్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి 39 వ వర్ధంతి కార్యక్రమం మహనీయుల ఆశయాల సాధన సమితి మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఈ సందర్భంగా మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ కర్పూరీ ఠాకూర్ బీహార్ రాష్ట్రం లోని సమస్తిపూర్ జిల్లా లోని వితంషియా గ్రామంలో పేద నాయీబ్రాహ్మణ కుటుంబంలో జనవరి 24, 1924 లో జన్మించి విద్యార్థి సంఘాల నాయకులు గా గాంధీ మార్గంలో నడిచి రాం మనోహర్ లోహియా మార్గంలో సోష



లిస్ట్ పార్టీలో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 1952 లో సోషలిస్ట్ పార్టీ యం.యన్.ఎ గా గెలిచి 1970 లో ఉప ముఖ్యమంత్రి గా, 1977 లో బీహార్ ముఖ్యమంత్రి గా ఆ రాష్ట్రం లోని బి.సి లకు రిజర్వేషన్లు కల్పించారు.పంటలు పండని రైతుల భూములకు శిస్తు లేకుండా చేసి రైతుల మన్ననలను పొందారన్నారు. చేతివృత్తిదారుల సంఘం పట్టణ కన్వీనియర్ గంగనపల్లె నాగార్జున మాట్లాడుతూ నిజాయతీగా, ఆదర్శవంతమైన జీవితం గడిపి జననాయక అని ప్రజల చేత పిలిపించుకున్నారు. మరణానంతరం భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ప్రకటించారు.1988 ఫిబ్రవరి,17 వ తేదీన స్వర్గస్థులైనారు అని అన్నారు. ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ అబ్దుల సత్తార్ మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో షేక్ రఫి, మాహీర్ బాష,చంద్రరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సన్నిధి లో కడప నగర మేయర్.



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధిలో ఉన్న శ్రీ అహోబిల మఠం పరంపరాధీన చశ్రీ లక్ష్మీ నరసింహ దేవస్థానం నందు దిగువ మరియు ఎగువ అహోబిలం లో శాంత ఉ ఉగ్ర నరసింహ స్వామి వారిని కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ తమ దంపతులతో , కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందారు.చిన్న అహోబిలం , పెద్ద అహోబిలం ప్రధాన అర్చకులు మంత్రోచ్ఛరణలతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దర్శించుకున్న నవోదయ విద్యాసంస్థల అధినేత సుంకి రాజేందర్రెడ్డి ఘన స్వాగతం పలికిన గుంతకల్లు టిడిపిమండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** మండలంలోని కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ప్రధాన గర్భగుడి ముఖ మండపం నూతన నిర్మాణానికి దాతగా సహకరిస్తున్న నారాయణపేట మాజీ ఎమ్మెల్యే నవోదయ విద్యాసంస్థల అధినేత సుంకి రాజేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. అతిథి మర్యాదగా ఆయనను గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి, ఆలయ ఈవో మేడేపల్లి విజయరాజు, వేద పండితులు, అర్చకులు సన్మానించి ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం, స్వామివారి చిత్రపటం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో మాట్లాడుతూ ఆలయ ప్రధాన గర్భగుడి ముఖ మండపం నిర్మాణానికి, మరియు బంగారు కలశానికి ఐదు కోట్ల కు పైగా ఖర్చు అవుతుంది అంతటి మొత్తాన్ని సొంతంగా నిర్మిస్తానని సుంకి రాజేందర్ రెడ్డి సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవదాయ శాఖ అధికారులు, డాక్టర్ పత్తి హిమబిందువు, మండల కన్వీనర్ రామన్న చౌదరి, గ్రామ ప్రజలు పెద్దలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించుకోండి- భూమిలోని పోషక విలువలు తెలుసుకోండి

### - ఏఓ అమర్ నాథ్ రెడ్డి



**దువ్వూరు,ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి)** పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం దువ్వూరు మండల పరిధిలోని పెద్ద జొన్నవరం గ్రామంలో రైతులతో సమావేశమై అధిక యురియా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పైన రైతులకు దువ్వూరు వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి అవగాహన కల్పించారు.అధిక యూరియా వాడడం వలన పంట ఏపుగా పెరిగి పచ్చగా కనబడుతుంది.కానీ తెగులు పురుగులు ఎక్కువగా ఆశిస్తాయి పంట నాణ్యత దెబ్బతింటుంది.దిగుబడి తగ్గిపోతుంది నిలువ సామర్థ్యం కోల్పోతుంది భూమి చౌడుగా మారుతుంది అధిక యూరియా వాడడం వల్ల ఇతర పోషకాలు మొక్క తీసుకోకుండా చేస్తుంది.తద్వారా తెగులు పురుగుమందులు మిశ్రమ ఎరువులు వాడకం పెరిగి పెట్టుబడి ఖర్చు పెరిగే అవకాశం ఉంది.నీరు కాలుష్యం అవుతుంది అధిక యూరియా వాడిన పంట ఉత్పత్తులు తినడం ద్వారా మనుషులకు అనేక జబ్బులు వస్తాయి.కావున భూసార పరీక్షలు చేసుకొని భూమిలో ఎన్ని పోషకాలు ఉన్నాయి ఏ పంట వేస్తున్నాము ఎంత మోతాదులో యూరియా మరియు ఇతర ఎరువులు వేయాలి సిఫార్సు మేరకు వాడవలెనని అలా చేస్తే పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని పంట నాణ్యత పెరుగుతుందని మట్టి నమూనా సేకరణ ఎలా ఏ విధంగా చేసుకోవాలో పొలంలో రైతులకు చూపించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుప్రియ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## సర్వేలకు మినహాయింపు ఇవ్వాలి

### ఉప తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చిన - వీఆర్వోలు,విలేజ్ సర్వేయర్లు



**దువ్వూరు, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ) :** దువ్వూరు మండలంలోని విఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు మరియు వీఆర్ఏలు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళ వా రం దువ్వూరు తహసీల్దార్ కార్యాలయం లో ఉప తహసీల్దార్ వేణు గోపాల్ కు వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు వినతిపత్రం అందించారు.గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ సర్వేయర్లు రీసర్వేలో పాల్గొన్న వారికి స్వర్ణ గ్రామంలోని సర్వేలకు మినహాయింపు ఇవ్వాలని,ఎంపీడీవోలకు పంచాయతీ సెక్రెటరీ ఆదేశించినప్పటికీ గ్రామ రెవెన్యూ అధికారులకు మరియు గ్రామ సర్వేయరు లకు మినహాయింపు ఇవ్వడం లేదని, తహసిల్దార్ గారు వీఆర్వోలకు సర్వేయర్లకు డిడిఓ గా శాలరీలు మంజూరు చేసే విధానం ఇవ్వాలని, ఫీల్డ్ సిబ్బందికి స్వర్ణ గ్రామం అటెండెన్స్ యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న గ్రామ రెవెన్యూ సహాయకుల పోస్టులు ఫీల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో వీఆర్వోలు జోహారుద్దీన్, ఫజల్ అలీ,మాబు హుస్సేన్ మరియువిలేజ్ సర్వేయర్లు,గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## దేవరగట్టులో అమావాస్య ప్రత్యేక పూజలు



**హోళగుంద, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మహేష్ స్వామి,మల్లయ్య స్వామి మాళ మల్లేశ్వర స్వామివారికి అభిషేకం,బిల్వ అర్చన, బండారు అర్చన, అమ్మవారికి కుంకుమ అర్చన, ఆకు పూజలు నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని దేవాలయాల్లో అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతదేహానికి నివాళ్లు అర్పించినమాజీ ఏమ్మేల్యే కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల(బనగానపల్లె)(ప్రజాజ్వోతి పిబ్రవరి =17 )(యస్.భాస్కర్ రిపోర్టర్ ) :**బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ పార్టీ మైనారిటీ నాయకుడు గడ్డం లాలు సాహెబ్ (వయసు 75 సంవత్సరాలు) అనారోగ్యం కారణం తో మృతి చెందడం జరిగింది. వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు, ఎర్రగుడి రామ సుబ్బారెడ్డి గారు. మాధవరెడ్డి, హనీఫ్ భాష,శివనారాయణ తదితరులు పాల్గోన్నారు

## ఎల్లార్తి దర్గాలలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక ఫాతెహాలు





**హోళగుంద, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రంతో పాటు కర్ణాటక,తెలంగాణ, మహా రాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగం గా దర్గా నిర్వాహకుడు షాపిర్ ఖాన్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా అమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,ఆయా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం..





**గోకవరం, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి రిపోర్టర్: శ్రీహరిమణికంఠ :** గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో కొత్తపల్లి పి. హెచ్. సి వైద్యాధి కారులు తిరన్, నిఖిత పాల్గొన్నారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. సత్యన్నారాయణ సమక్షంలో స్కూల్ కోఆప్షన్ సభ్యులు సి. హెచ్. గోపినాథ్ గుప్తా, మాజీ ఎమ్.పి.టి.సి. సభ్యులు పులపర్తి బుజ్జి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జరిగింది. స్కూల్ లో మానిటర్స్ లో ఆడియో విజువల్స్ ప్రదర్శించి కార్యక్రమం పట్ల అవగాహన కల్పించారు. తదుపరి హ్యాండ్ వాష్ మీద అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ నిఖిత మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు అందరూ ప్రతీ 6 నెలలకు ఒకసారి ఆల్బండజోల్ మాత్రలు వేసుకొనుట వలన రక్తహీనత లేకుండా నివారించవచ్చునని తెలిపారు. ప్రధానో పాధ్యాయులు, బుజ్జి, గోపినాథ్ గుప్తా అందరూ విద్యార్థులకు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమం లో అనూష, ప్రభావతి, పవన్, రమణ, శ్రీను ఆశాలు పాల్గొన్నారు. మండలం లో అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఈ కార్యక్రమం జరుగుతుందని వైద్యాధి కారులు తెలిపారు.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజకు ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఘన స్వాగతం.

మహిళల హక్కుల కోసం నిరంతరం కృషి చేసే రాయపాటి శైలజ.

మన ప్రాంతానికి రావడం సంతోషకరం.

వారి పర్యటన మహిళల్లో మరింత ధైర్యాన్ని నింపుతుంది. కొవ్వాసు జగదీశ్వరి ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్.

**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి 17.. ( ప్రజాజ్యోతి) :** ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గ పరిధిలోని కన్నాపురం ఐటీడీఏ కార్యాలయం రాష్ట్ర స్థాయి ప్రముఖుల రాకతో సందడిగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఐటీడీఏ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం లభించింది.

**పూల బొకేతో సాదర స్వాగతం పలికిన ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్:** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా ఈ ప్రాంత పర్యటనకు విచ్చేసిన రాయపాటి శైలజ కి ఈ సందర్భంగా జగదీశ్వరి చైర్‌పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో తన శుభాకాంక్షలు తెలియజేశారు.?



**సమీక్షా సమావేశం:** గిరిజన ప్రాంతాల్లోని మహిళల సమస్యలు, వారి రక్షణ మరియు సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు చైర్‌పర్సన్ గారు ఈ పర్యటన చేపట్టారు.

**మహిళా సాధికారత పై చర్చ:** మహిళా క్రీడాకారుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు క్రీడారంగంలో ఉన్న అవకాశాల గురించి ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ జగదీశ్వరి చైర్‌పర్సన్ దృష్టికి తీసుకువచ్చారు.

**అధికారుల సమక్షం:** ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు మరియు మహిళా సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రాయపాటి శైలజ మన ప్రాంతానికి రావడం సంతోషకరం. మహిళా క్రీడాకారిణుల భవిష్యత్తు కోసం, వారి భద్రత కోసం మహిళా కమిషన్‌తో కలిసి పనిచేస్తాం. కొవ్వాసు జగదీశ్వరి ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్.చైర్‌పర్సన్ పర్యటన నేపథ్యంలో కన్నాపురం ఐటీడీఏ పరిసర ప్రాంతాల్లో పటిష్ట ఏర్పాట్లు చేశారు. మహిళా లోకం నుంచి ఆమెకు అపూర్వ స్పందన లభించింది.

# జీలుగుమిల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడిగా దేవుడు శ్రీను ఘన విజయం.

**ఫిబ్రవరి 17.. (జీలుగుమిల్లి/ప్రజాజ్యోతి) :**?జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన, శాంతియుత వాతావరణంలో జరిగాయి. గత కొద్దిరోజులుగా ఎదురుచూస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియను డ్రైవర్లందరి సమక్షంలో పారదర్శకంగా నిర్వహించారు.

**ప్రెసిడెంట్‌గా దేవుడు శ్రీను ఎన్నిక :** ఈ ఎన్నికల్లో జీలుగుమిల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా దేవుడు శ్రీను ఎన్నికయ్యారు. అలాగే, సెక్రటరీగా కేసుబోయిన సత్యనారాయణ విజయం సాధించారు. వీరిద్దరూ భారీ మద్దతుతో ఎన్నిక కావడంతో తోటి ఆటో డ్రైవర్లు మరియు కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజేతలకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుతూ డ్రైవర్లు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.

**సంక్షేమమే మా లక్ష్యం:** నూతన నాయకత్వంఈ సందర్భంగా ఎన్నికైన నూతన నాయకులు మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి డ్రైవర్ సోదరునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి, వారి కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు."యూనియన్ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. డ్రైవర్లందరినీ ఏకతాటిపైకి తెచ్చి, వారి హక్కుల కోసం పోరాడుతాం." అని దేవుడు శ్రీను మరియు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ఆటో డ్రైవర్లు, స్థానిక సంఘాల నాయకులు పాల్గొని ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు.



# వ్యక్తిగత అపహేలన చేయడం తగదు

- ఎమ్మెల్సీ బొత్సను విమర్శించే స్థాయి నీకు లేదు
- బొత్స పై అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి
- ప్రజాస్వామ్యంలో భాషా మర్యాదలు పాటించాల్సిన అవసరం ఉంది
- వ్యక్తిగత దూషణలకు ఎటువంటి చోటు లేదు
- రాజకీయ విమర్శలు వేరు ,వ్యక్తిగతంగా హేళన చేయడం వేరు
- జాతిపై హేళన చేసినందుకు తూర్పు కాపు సామాజిక వర్గం ఏకం కావాలి
- బొత్స పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీవీ ఆర్టిస్ట్ ఆర్పీ పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలి
- వైసిపి నాయకులు , తూర్పు కాపు సామాజిక వర్గ యువనేత మహంతి సురేష్



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:** మాజీ మంత్రి , మాజీ పి.సి.సి అధ్యక్షులు ,ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీవీ ఆర్టిస్ట్ ఆర్పీ పై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు , తూర్పు కాపు సామాజిక వర్గ యువనేత మహంతి సురేష్ తెలిపారు. బొత్స సత్యన్నారాయణ మాట తీరుపై ఆర్పీ వ్యక్తిగతంగా హేళన చేయడాన్ని ఖండిస్తూ రణస్థలం పంచాయతీ రణస్థలం లో పత్రికా సమావేశం నిర్వహించారు .ప్రజాస్వామ్యంలో భాషా మర్యాదలు పాటించాల్సిన అవసరం ఉందని , వ్యక్తిగత దూషణ లకు ఎటువంటి చోటు లేదన్నారు.రాజకీయంగా విమర్శలు చేయడం వేరు , వ్యక్తిగతంగా జాతిని హేళన చేయడం వేరని మండిపడ్డారు. తూర్పు కాపు సామాజిక వర్గానికి సంబంధించి ఎక్కడ అన్యాయం జరిగిన అందరూ ఐకమత్యంతో కలిసి మన జాతిని అవమానించిన వారికి బుద్ధి చెప్పేలా తూర్పు కాపు నేతలు , వైసీపీ నాయకులు పోలీస్ స్టేషన్ లో ప్రతీ ఒక్కరూ పిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. తూర్పు కాపు జాతి గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదీ అని పేర్కొన్నారు.

## చించినాడ బ్రిడ్జి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలి.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఫిబ్రవరి 17.:** పలు జిల్లాలకు రాకపోకలకు అనుకూలముగా ఉన్న చించినాడ బ్రిడ్జి మరమ్మత్తులు త్వరగా పూర్తి చేసి ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు మంగళ వారం ఒక ప్రకటనలో కోరారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లాకు, పశ్చిమ గోదావరి జిల్లా నుండి అంబేద్కర్ కోనసీమ జిల్లాకు, అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి పశ్చిమ గోదావరి జిల్లా మీదుగా కృష్ణ జిల్లాకు ఆ పై ఎక్కడికి వెళ్ళాలన్నా... వయా చించినాడ బ్రిడ్జి దగ్గరి మార్గమే కాకుండా ., అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి వచ్చి రైలు మీద ప్రయాణం చేయాలన్నా పాలకొల్లు వచ్చి ఎక్కాలన్నా చించినాడ బ్రిడ్జి మీదుగానే రాక పోకలు జరుగుతున్నయన్నారు.అటువంటి చించినాడ బ్రిడ్జి మరమ్మత్తులు నిమిత్తం బస్సులు ,హెవీ వాహనాలు రాకపోకలు గత 6 నెలలుగా నిలిచిపోవడంతో ప్రయాణికులు , వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అయన పేర్కొన్నారు. పనులు చూస్తే గత రెండు నెలలుగా చేస్తున్నట్లు లేదన్నారు. మరమ్మత్తులు తక్షణమే పూర్తి చేసి బస్సులు, హెవీ వాహనాలు రాకపోకలు పునఃర్దుంచాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు.

## పిల్లల ఆరోగ్యం కోసం నులిపురుగులను నిర్మూలిద్దాం.

-ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి



**రుద్రవరం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక హీనత పోషకాహార లోపాలు ఏర్పడి, వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడు తుందని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అమర్నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1నుంచి 19 సంవత్సరాలలోపు పిల్లలు,కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొసం ప్రతి 6నెలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు. నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెరిగిన చేతి గోళ్లను ఎప్పటికప్పుడు చిన్నవిగా కట్ చేసుకోవాలని,ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాద న్నారు.బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. తర్వాత ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలు కళాశాలలలో ఉన్న 3235మంది విద్యార్థులకు గాను3170 మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రసూల్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర వేళల్లో అండగా నిలిచే రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

-- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్

**బాపట్ల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ ప్రాణాలను కాపాడే సేవా కార్యక్రమాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ కీలక పాత్ర పోషిస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. బాపట్లలోని రెడ్ క్రాస్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన శిక్షణ--సమావేశ మందిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు మరియు అత్యవసర పరిస్థితులలో బాధితులను రక్షించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బందిని సిద్ధం చేయడం రెడ్ క్రాస్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విపత్కర వేళల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టగల నైపుణ్యంతో కూడిన వాలంటీర్లను తయారు చేయడం అభినందనీయమన్నారు. సమాజానికి అవసరమైన సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు సంస్థ మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల నాలుగు విడతలుగా శిక్షణలు నిర్వహిస్తూ సుమారు 60 మందికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించేలా ఈ శిక్షణలు ఉంటాయని వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసీల్దార్ షాలీమా, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, నాయకులు శివన్నారాయణ, రమణబాబు, చీరాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






**కోవెలకుంట్ల. ప్రజా జ్యోతి పిబ్రవరి = 17 (యస్.భాస్కర్ రిపోర్టర్) :** కోవెలకుంట్ల పట్టణంలోని SLVT సినిమా హాల్ వెనకాల రోడ్డు వర్కు పనిచేస్తుండగా డ్యామేజ్ అయిన కొళాయిని మంగ్లవారం గ్రామపంచ్చాయితి వారూ రిపేర్ చేయడం జరిగింది.

# ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు,వీఆర్ఏలు,సర్వేయర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన

--వీఆర్వో సంఘం ప్రెసిడెంట్ ఈపి రాజేష్ ఆధ్వర్యంలో

పని భారం తగ్గించాలంటూ నిరసన

**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట అమరావతి జేఏసి రాష్ట్ర సంఘం పిలుపు మేరకు వీఆర్వోల మండల ప్రెసిడెంట్ ఈపి రాజేష్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ,కార్యదర్శి వేమగిరి గుర్రాజు,ట్రెజరర్ పద్మినిల ఆధ్వర్యంలో వీఆర్వోలు,విఆర్ఏలు, సర్వేయర్లు,రెవెన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి తమ సమస్యలను వెంటనే పరిష్కారించాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఈపి రాజేష్ మాట్లాడుతూ వీఆర్వో, వీఆర్ఏ,సర్వేయర్ల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.వీఆర్వో,వీఆర్ఏ,సర్వేయర్లకు డిడిఓగా స్థానిక ఎమ్మార్వోని నియమించాలని కోరారు.పలు మండల ఉన్నతాధికారుల పని భారంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన చెందారు.మేము ఉన్నతాధికారుల సూచనలు తప్పక పాటిస్తామని తెలిపారు.పనికి మేము వ్యతిరేకం కాదని,మాకు పని నిర్దేశించేది ఒక్కరే అయి ఉండాలని వారన్నారు. అమరావతి జాయింట్ కమిటీ పిలుపు మేరకు మూడు రోజుల పాటు ఈ నిరసన కార్యక్రమం జరుగుతుం దన్నారు.మా న్యాయమైన సమస్యను పరిష్కరించని ఎడల మార్చి ఒకటవ తేదీ నుండి మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఎంతో మంది పని భారంతో బలై పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలకు రెవెన్యూ విధులు మాత్రమే అప్పగిస్తే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించ గలమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు, వీఆర్ఏలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొని నిరసన తెలియజేశారు



రుద్రవరం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్

# రుద్రవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి...

--ఇంచార్జి ఈవో వద్దేరామకృష్ణ.




రుద్రవరం గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకరించాలని ఇన్చార్జి ఈవో రామకృష్ణ తెలిపారు. మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి ఈవో రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ముఖ్యంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వ్యాపారులు, ప్రజలు సకాలంలో చెల్లించి సహకరించాలని కోరారు. గత 5 నెలలుగా తాను ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తాగునీరు, పారిశుధ్యం మరియు వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని, భవిష్యత్తులో ఈ సేవలను మరింత పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పన్నుల వసూలు ప్రక్రియను కొనసాగిస్తున్నామని, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 20 నుండి 22 వరకు గ్రామంలో జరగనున్న పెద్దమ్మతల్లి జాతరను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, పారిశుధ్యం మరియు తాగునీటి వసతులను కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన బాల్యమే లక్ష్యం

వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

గౌరీదేవిపేట జడ్పీ హైస్కూల్‌లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపు




**ఎటపాక, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు విద్యార్థినీ విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఎదగాలంటే వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దినచర్యలో భాగంగా భోజనం ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత కాళ్లు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రీదేవి విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అవి నివారించడానికి పాటించాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. పరిశుభ్రత లోపిస్తే కలిగే నష్టాలను వీడియో ప్రదర్శన ద్వారా విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి. లక్ష్మి, సచివాలయం ఏఎన్ఎం, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# నులి పురుగుల రహిత సమాజంతోనే పిల్లల ఆరోగ్యం

-కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్

-3వ వార్డు ఎంపీపీ స్కూల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన గోవింద్



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డు ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 3వ వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ గారు ముఖ్య అతిథిగా హాజరై,పాఠశాల విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలను వేశారు.?ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, 3 వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే రక్తహీనతను నివారించడానికి,వారి శారీరక,మానసిక ఎదుగుదల సక్రమంగా ఉండటానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.?పరిశుభ్రమైన ఆహారం,నీరు తీసుకోవడం ద్వారా నులిపురుగుల వ్యాప్తిని అరికట్టవచ్చని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ?పాఠశాల ఉపాధ్యాయులు,ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో విద్యార్థులందరికీ మాత్రల పంపిణీ పూర్తి చేశారు.??ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆశా వర్కర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మడకశిర అభివృద్ధి అంశాలపై సీఎం--ఎం.ఎస్. రాజు భేటీ

బైపాస్ కెనాల్, రిజర్వాయర్లపై సీఎం దృష్టి

20 సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం వినతి



**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17: సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మడకశిర నియోజకవర్గ అభివృద్ధి, పెండింగ్ పనులు, భవిష్యత్ ప్రణాళికలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం. ఎస్. రాజు మంగళవారము ఉదయం ఉండవల్లిలోని సీఎం నివాసంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దాదాపు అర గంట పాటు జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ పరిస్థితులు, సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా చర్చ జరిగింది. చర్చించిన అంశాలుఎం.ఎస్. రాజు ముఖ్యమంత్రికి సమగ్ర నివేదికను అందజేస్తూ, మడకశిర బైపాస్ కెనాల్ నిర్మాణం, రాళ్లపల్లి--రత్నగిరి రిజర్వాయర్ల అభివృద్ధి, వేసవిలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం, ఎస్సీ--బీసీ కాలనీలపై ఉన్న హైటెన్షన్ వైర్ల తొలగింపు, నియోజకవర్గవ్యాప్తంగా 20 సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అంశాలను ప్రస్తావించారు. అదనంగా, పుట్టపర్తి--హిరియూరు జాతీయ రహదారి పనులు, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతుల ఏర్పాట్లు, మడకశిరకు రింగురోడ్డు నిర్మాణం వంటి ప్రాజెక్టులపై కూడా వినతులు చేశారు.సీఎం స్పందనప్రతి అంశాన్ని శ్రద్ధగా విన్న ముఖ్యమంత్రి, మడకశిర నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఎం.ఎస్. రాజు అభిప్రాయంసమావేశం అనంతరం ఎం.ఎస్. రాజు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. మడకశిర అభివృద్ధి కోసం సమగ్ర నివేదిక, వినతిపత్రాలు అందజేశాం. సీఎం హామీతో నియోజకవర్గ ప్రజలకు కొత్త ఆశలు కలిగాయి" అని పేర్కొన్నారు.

# హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు.



**శిరివెళ్ళ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండలం వనికిం దిన్నె గ్రామానికి చెందిన చిటికెల వెంకటేశ్వర్లు హత్య కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ హత్య కేసులో దస్తగిరి, పెద్ద పకీరయ్య మరియు రాముడు ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ రూ రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్టు డి.ఎస్.పి ప్రమోద్ వెల్లడించారు. ఈ సమావేశంలో సిరివెళ్ల సిఐ రాము, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అయ్యా విద్యుత్ అధికారులు నాకు మీటర్ ఇవ్వండి

– చిన్న నారాయణ



**ప్రజాజ్యోతి పిబ్రవరి 17 రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :** అయ్యా అనంతపురం ఎస్సీ,మరియు డియి మరియు ఏడి మరియు కూడేరు ఏఈ వెంటనే స్పందించి కూడేరు మండలం మరుట్ల 2 వ కాలనీ గ్రామానికి చెందిన కురుభ చిన్న నారాయణ ం/శీ అమిద్యాల గంగన్న అను నాకు మరుట్ల 2 వ కాలనీ లో మా ఇంటి కి విద్యుత్ మీటర్ బాక్స్ ఇవ్వకుండా మాకు మరుట్ల 3 వ కాలానికి చెందిన వేరేవారి విద్యుత్ కనెక్షన్ అమర్చినారు కావున వెంటనే ఎస్సీ,డియి, ఏడి, కూడేరు ఏఈ వెంటనే స్పందించి నాకు నాపేరు మీద ఉన్న విద్యుత్ కనెక్షన్ మీటర్ ను వెంటనే నా ఇంటికి అమర్చాలని వేడుకుంటున్నారు.అలాగే మరియు కూడేరు మండలం మరుట్ల 2 వ కాలనీ విద్యుత్సుబ్ స్టేషన్ కు వెంటనే రెగ్యులర్ జేయలం ను నియమించాలని స్థానిక రైతులు కోరుకున్నారు.

# బొందిమడుగుల టీ ఎం రమేష్ దారుణ హత్య ఘటన మరువకనే గుత్తి మండలంలో మరో దారుణ ఘటన



**గుత్తి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురము జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో మాదిగ బోయగడ్డ నాగరాజు పై హత్యా యత్నం నిన్న రాత్రి దళిత కాలనీ కీ దాదాపుగా ముప్పై మంది బోయకులానికి చెందిన వారు నాగరాజు ఇంటి మీదికి వచ్చి ఇనుప రాడ్లు, కర్రలు ,రాళ్లతో దాడి చేసి కారును ధ్వంసం చేసి బైక్ ను ధ్వంసం చేసి కులం పేరుతో నానా దుర్భషాలాడుతూ కాలనీ వాసులను భయబ్రాంతులకు గురిచేస్తూ విధ్వంసం సృష్టిస్తూ నాగరాజు ఎదుగుదల ను ఓర్వలేక హత్య యత్నం పాల్పడారు అని నాగరాజు తెలిపారు.ఇంకా ఎంత మందిని చంపుతారు మాదిగలపై ఇలాంటి దాడులు ఆపాలంటే మాదిగలంతా ఒక్కటై పోరాటానికి సిద్ధం కండి అని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్ పిలుపునిచ్చారు.

# బడ్జెట్లో సాగునీటికి ప్రాధాన్యతపై హర్షం



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్లో కేసీ కాలువకు 156 కోట్లు అలగనూరు ప్రాజెక్టు నిర్వహణకు 36 కోట్లు కేటాయించడంపై కేసీ కాల్వ ప్రాజెక్టు వైస్ చైర్మన్ గురువు రెడ్డి హర్షం వ్యక్తం చేశారు మంగళవారం చాపాడు లోని అల్లాడిపల్లి రైతు సేవ సహకార సంఘం లో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తెదేపా మండల శాఖ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి పి ఎస్ సి చైర్మన్ నరసింహారెడ్డి ముస్లిం మైనారిటీ జిల్లా కార్యదర్శి అక్బర్ సలీం విలేకరుల సమావేశం నిర్వహించారు. కెసికాలవ ఆయకట్టు కింద రెండో పంటకు నిరీక్షణ ఘనత తెదేపాకు దక్కుతుందన్నారు. జిల్లాలో అత్యధికంగా రైతుల నుంచి ధాన్యం సేకరించి చాపాడు సహకార సంఘం ప్రథమ స్థానం నిలవడం విశేషం అన్నారు. అలగనూరు ప్రాజెక్టు ద్వారా మైదుకూరు నియోజకవర్గం లో పంటలకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషి చాలా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులపై ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంతోనే ఈ నిధులు కేటాయించారని తెలియజేశారు. మహాశివరాత్రి అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించినందుకు ప్రభుత్వ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధునిక విజ్ఞాన శాస్త్ర పురోగతికి తొలి అమరుడు బ్రూనో - జెవివి



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఆధునిక విజ్ఞాన శాస్త్ర పురోగతికి తొలి అమరుడు బ్రూనో అని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, వ్యవస్థాపక నాయకులు డా. నరసింహారెడ్డి అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డా. తుమ్మల శ్రీకుమార్ రచించిన "సత్యాన్వేషణలో బ్రూనో బలిదానం" పుస్తక ఆవిష్కరణను వ్యవస్థాపక నాయకులు డా. డి నరసింహ రెడ్డి ఆవిష్కరించారు. ఈ పుస్తకావిష్కరణ సందర్భంగా డా. నరసింహారెడ్డి మాట్లాడుతూ మత మౌఢ్యం పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ కు, సైన్సు సంస్థలకు ఆటంకాలు ఎక్కువ అయ్యాయని, శాస్త్రీయ దృక్పథం ప్రజల్లో పెంచాలని అన్నారు. బ్రూనోను బలి తీసుకున్న ఫిబ్రవరి 17ను జనవిజ్ఞాన వేదిక వంటి సైన్స్ సంస్థలు సత్యాన్వేషణ దినంగా జరుపుతున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ అన్నారు. పుస్తక పరిచయాన్ని జిల్లా యూత్ కన్వీనర్ హేమంత్ కుమార్ చేస్తూ వాస్తవాలను అంగీకరించని మత మూఢత్వం బ్రూనో ను బలితీసుకుందని, అప్పటి ఇటలీలో మతరాజ్యం ఏలుతున్న సమయంలో బ్రూనో క్రైస్తవ సన్యాసిగా ఉంటూ, కోపర్నికస్ స్ఫూర్తితో అనేక విజ్ఞాన శాస్త్రాలను చదివి ప్రశ్నించాడు. బ్రూనో మత గ్రంథాలకు వ్యతిరేకంగా సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తూ, విశ్వానికి ఆది,అంతం లేదని, భూమి లాంటి అనేక గ్రహాలు ఉన్నాయని, సూర్యుడు లాంటి అనేక నక్షత్రాలు ఉన్నాయని ప్రచారం చేశాడు. ఈ ప్రచారాన్ని సహించని మతాధికారులు బ్రూనోను సజీవ దహనం చేశారు. కానీ అవి ఆధునిక విజ్ఞాన శాస్త్ర పురోగతికి దోహదం చేశాయి. ప్రశ్నించడం, అన్వేషించడంల ద్వారానే శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి సలహాదారులు గోపీనాథ్ రెడ్డి, డా. మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, విరసం వరలక్ష్మి, జెవివి నాయకులు ప్రకాశ్, మధుసుధన్ రెడ్డి,రాజేశ్వరి, లక్ష్మినారాయణరెడ్డి, వెంకటయ్య, దేవానంద్, రవిబాబు విద్యార్థులు, తదితరులు హాజరయ్యారు.

# జీవో నెంబర్ 36ను వెంటనే అమలు పరచాలి!



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మంగళవారం ఉదయం మండల కేంద్రమైన చాపాడులో రాష్ట్ర వ్యవసాయ సహకార ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా జీవో నెంబర్ 36 ను వెంటనే అమలుపరచి 2019 అలాగే 24 లో పెండింగ్లో ఉన్న వేతనాలు సవరించి అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని కోరుతూ చాపాడు సహకార సంఘం చైర్మన్ మార్తాల నరసింహారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.2019 తర్వాత సహకార సంఘంలో చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి కూడా జీవో నెంబర్ 36 ను అమలు పరచాలని వారు వినతి పత్రంలో కోరారు.

# కుంటముక్కల గురుకుల పాఠశాలలో బాలికలకు బాల్య వివాహల పై అవగాహన సదస్సు...!!





**జి.కొండూరు:( ఫిబ్రవరి 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని కుంటముక్కల గురుకుల పాఠశాల నందు జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు బాలికలకు బాల్య వివాహాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీ యమ్ రాజేశ్వరరావు మాట్లాడుతు జిల్లాలో మిషన్ వాత్సల్య స్కీం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అదేవిధంగా బాలల హక్కులు గురించి వివరించారు.అలాగే వాసవ్య మహిళ మండలి అధికారి శ్రీ హృదయ రాజు బాలలు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిని శ్రీమతి షేక్ రుక్సానా సుల్తానా బేగం మాట్లాడుతూ బాల వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈరోజు ఇక్కడ బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. నవంబర్ 26 నుండి మార్చి 8 వరకు అన్ని పాఠశాలు, కాలేజీలు, చర్చిలు, మసీదులు, దేవాలయాలలో బాల్య వివాహాలు గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. పౌష్టిక ఆహారం, రక్తహీనత మరియు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. పోక్సో మరియు గర్భ లింగ నిర్ధారణ చట్టాలను గురించి వివరించారు.సీడీపీఓ శ్రీమతి పుష్పలత బాల్య వివాహల ద్వారా వచ్చే నష్టాలు మరియు సమస్యల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి బ్యూల,సూపర్ వేజర్ జరీ?జి కటాక్షం, అన్నమ్మ అవుట్ రీచ్ వర్కర్లు ధనలక్ష్మి, రాణి మరియు ఉపాధ్యాయులు, అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

# భక్తజనసందోహం మధ్య...యాగంటిలో నేత్రపర్వంగా రథోత్సవం

## ఉత్సవంలో పాల్గొన్న ఆర్ అండ్ బి మంత్రి సతీమణి బీసీ ఇందిరారెడ్డి







**కోవెలకుంట్ల( బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి )( యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవస్థానంలో 4 వ రోజు మంగళవారం సాయంత్రం రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పూజాది కార్యక్రమాల్లో పాల్గొని తేరును లాగారు.ఆలయ ఈవో, సహాయ కమిషనర్ పాండురంగారెడ్డి,చైర్మన్ బండి మౌళీశ్వ రారెడ్డి, ప్రత్యేకాధికారి సుధాకరరెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన ఈ రథోత్సవం కార్యక్రమంలో ఉత్సవ మూర్తులకు ముందుగా దేవాలయ ప్రాంగణంలో విశేష పూజలు, అర్చనలు చేసి భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ పల్లకిలో తోడ్కొని పెద్ద కోనేరు వద్ద ఉన్న రథం వద్దకు చేర్చారు. రథంపై విగ్రహాలను అదిష్టింపజేసి సాత్విక బలిగా కొబ్బరి, గుమ్మడి కాయలను సమర్పించారు. అనంతరం పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తుల ఓంకార ధ్వనుల మధ్య రథాన్ని ముందుకు లాగారు.ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ దోనపాటి యాగంటి రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రం కార్యదర్శి మల్కిరెడ్డి దస్తగిరి రెడ్డి, ట్రెజరర్ రామారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, కిషోర్ శర్మ, లోకనాథ్ శర్మ, సత్యనారాయణ శర్మ, ,రాఘవేంద్ర శర్మ,బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ ,ఎస్సై లు దుగ్గిరెడ్డి, కల్పన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు . రథోత్సవం ముందు నిర్వహించిన చెక్కభజన,డ్రమ్స్ వాయిద్యాల కార్యక్రమాలు అలరించాయి. ఈ రథోత్సవం కార్యక్రమంలోపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలు పెంచాలి

## ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్-(సిఐటియు) డిమాండ్



**ఆలూరు, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు వెంటనే వేతనాలు పెంచాలనీ,మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్(సిఐటియు) ఆలూరు ఐసిడిఎస్ సిడిపిఓ నర్సమ్మకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదగర్బిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారనీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్ లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామనీ గుర్తు చేశారు. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చిందని పేర్కొన్నారు.ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించిన నేటి వరకు అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.బడ్జెట్ సమావేశాల సందర్భంగానైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రంలో ఇటీవల కొన్ని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేసినందులకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఇంకా కొంతమంది అర్హత ఉన్న మినీ వర్కర్లు 10 వ తరగతి పాస్ అయిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదని అన్నారు. మరో 1810 మినీ సెంటర్లలో క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదనీ,వీరు మినీ వర్కర్లు వర్కర్గని హెల్పర్ పని చేస్తున్నా వారికి సెంటర్ నిర్వహణ కావాల్సిన అనుభవం ఉంది కావున వారికి క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయాలని కోరారు. ఫిబ్రవరి 23 నుండి 27 వరకు రిలే నిరాహారదీక్షలు, ప్రాజెక్టు, జిల్లా స్థాయిల రిలే నిరాహార దీక్షలు మార్చి 2 విజయవాడలో మహాధర్నా చేస్తామని తెలియజేస్తున్నాము.అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26000/-లు ఇవ్వాలి.పెండింగ్లో ఉన్న 1810 మినీవర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్సెంటర్లుగా మార్చాలి. గ్రాట్యూటి అమలుకు గైడ్ లేన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలి.అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ తేదీ లేకుండా అందరికీ అమలుచేయాలి.హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చెయ్యాలి.పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలి.మే నెల అంతా వేసవి సెలవుల జీఓ వెంటనే ఇవ్వాలి.లబ్దిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు క్వాంటిటి పెంచాలి. మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి. ప్రీ స్కూల్ బలో బలోపేతం చేయాలి. ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి. 5 సంవవత్సరాల పిల్లలందరూ అంగన్వాడీసెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 23 నుంచి 27 తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు, ప్రాజెక్టు, జిల్లాస్థాయి నిరాహార దీక్షలు, అనంతరం మార్చి 2న విజయవాడలో మహాధర్న నిర్వహించనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణస్వామి,గోవర్ధన, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరా

## ఎమ్మెల్యే వసంత..!!



**జి.కొండూరు:( ఫిబ్రవరి 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత బుధవారం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎల్ఓసి లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ....సీఎంఆర్ఎఫ్ తో పేదలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు నాణ్యమైన వైద్య సేవల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.అలాగే ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు తాజాగా 12 మందికి మొత్తం రూ.23,07,467లు మంజూరయ్యాయన్నారు.బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.13 కోట్లకు పైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థికసాయాన్ని పేదలకు మంజూరు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సరైన నివాసాలు లేవు!... ఉపాధి అంతంతమాత్రంగానే!...





**వి.ఆర్.పురం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి) :** సరైన నివాసాలు లేవు,వసతి సౌకర్యాలు లేక అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారు.మార్పు రావాలి!బ్రతుకులు మారాలి. ఆదిశగా ప్రభుత్వనిర్ణయాలు తీసుకోవాలి.సరైన నివాసాలు లేక గిరిజనులు పడుతున్న ఇబ్బందులు అనేకం.కనీసం విద్యుత్ సౌకర్యంఅంతంత మాత్రమే!పనులులేవు,ఉపాధిలేక ఆర్థిక పరమైన సమస్యలు.పిల్లలకు విద్యా సౌకర్యాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఆనివాసాన్ని చూస్తే వారి పరిస్థితి ఇట్టేఅర్ధంమౌతుంది.ఎంత ఘోరంగా ఉన్నారో?పాలకులకు పట్టింపులేదా,ఆదుకోవాల్సిన అధికారులు, ఆదుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఏజెన్సీ గిరిజనగ్రామాల్లో అభివృద్ధిలేదు.పథకాలు అందనంతధురంగా ఉన్నాయి.జీవనం కష్టతరంగా తయారైంది.స్వాతంత్ర్యశీ వచ్చి 70 ఏళ్ళుదాటినా!గిరిజన గ్రామాల్లో అభివృద్ధి అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది.రహాదారి సౌకర్యాలు సరిగాలేక వైద్య, ఆరోగ్య,సేవలు అంతంత మాత్రమే సౌకర్యాలు కల్పించాలని,సమస్యలు పరిష్కరించాలని, నిధులు సక్రమంగానే ఇస్తున్నారు.వినియోగించేతీరే మారాలని దీనిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలని ఏజెన్సీ గిరిజనులు కోరుతున్నారు.

# గుంతకల్లో మత విద్వేషాలపై సీఐటియు ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తుల నిరసన




**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఖోవా బన్స్ అమ్ముతూ జీవిస్తు కుటుంబాన్ని పోషించుకుంటు న్న షైక్షా వలి మరియు జావీద్ పై జరిగిన దురదృష్టకర సంఘ టనను తీవ్రంగా ఖండిస్తు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తు లు పట్టణంలోని పొట్టి శ్రీరాము లు విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటి యు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు బి తిమ్మప్ప మాట్లాడుతూ పట్టణంలో ఖోవా బన్స్ అమ్ముతూ తమ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తున్న షైక్షా వలి మరియు జావీద్ పై జరిగిన దురదృష్టకర సంఘటనను సిఐటియు, చిరు వ్యాపారస్తులు తీవ్రంగా ఖండిస్తున్నామని, సమాజంలో విభేదాలు సృష్టించాలనే ఉద్దేశం తో ఒక యూట్యూబర్ వారిని వేధించడం,వారి సరుకును పారేయడం మరియు బెదిరించడం చాలా బాధాకరం మరియు ఆందోళన కలిగించే విషయం.ఇలాంటి ప్రవర్తన అస్సలు ఆమోదయో గ్యం కాదు. కష్టపడి నిజాయి తీగా జీవనం సాగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకోవడానికి ఎవరి కీ హక్కు లేదు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం పూర్తి గా తప్పు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేదరికానికి మతం ఉండదు. ఒక పేద మనిషికి తెలుసు ఒక్కటే --- కష్టపడి పని చేసి తన కుటుంబాన్ని పోషించడం. కానీ దురదృష్టవశాత్తు కొందరు మీడియా మరియు సోషల్ మీడియా వేదికలను దుర్విని యోగం చేసి, అమాయకులపై లక్ష్యంగా చేసుకొని సమాజం లో విభజన సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ఆగాలి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సుంకన్న, పరుశురాం, జీలన్, మాబి, రఫీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడే వైయస్ షర్మిల నంద్యాల జిల్లా పర్యటన



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (ఫిబ్రవరి = 17 )(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల. నేడు నంద్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు గూటం బాలు యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం కోవెలకుంట్ల పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందని దీనికి నిరసనగా బుధవారం ఉదయం నంద్యాల జిల్లాలో గోస్పాడు నుండి కానాల, సిరివెళ్ల వరకు వైయస్ షర్మిల బస్సు యాత్ర నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తారని బాలు యాదవ్ తెలిపారు. ఈ యాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలను కోరారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు చేస్తోంది



--అంబటిని అక్రమ అరెస్టు చేయడంపై
మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం.

**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ఎన్నికల హామీలు గాలికి వదిలి ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు.మంగళవారం మాజీమంత్రి,రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను,ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబును మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,యలమంచిలి వైసిపి ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ కిర్లంపూడి ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ వారి గొంతును నొక్కే ప్రయత్నం అధికారపక్షం చేస్తోందని మండిపడ్డారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి చర్యలు శోచనీయమని,రానున్న రోజుల్లో ప్రజలే వీటికి తగిన సమాధానం చెబు తారని హెచ్చరించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్పై కూడా అమర్నాథ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ బడ్జెట్ కేవలం ప్రచారాలకే పరిమితమైందని, ఎన్నికల సమ యంలో ఇచ్చిన 'సూపర్ సిక్స్'తో పాటు ఇతర కీలక హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు .ప్రజల సమస్యలు,సంక్షేమ అవసరాలకు బడ్జెట్లో ప్రాధాన్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యా, వైద్యం,వ్యవసాయ రంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు .అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారపక్షం చేసిన ప్రతి అక్రమానికి లెక్క తీస్తామని,ఇందుకు సహకరించిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారుగవర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డేటి ప్రసాద్,చిక్కాల రామారావు,మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, కత్తిపూడి వైసీపీ నాయకులు అడపా సోమేశ్,గౌతు స్వామి,గౌతు వాసు తదితరులు ఉన్నారు

## సిఎస్ఐ చర్చికి కోగంటి సత్యనారాయణ వితరణ..!!





**జి.కొండూరు:( ఫిబ్రవరి 17,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వర రావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండల పరిధిలోని ఆతు ఆత్కూరు గ్రామంలో నెలకొని ఉన్న సి ఎస్ ఐ చర్చిని ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనా రాయణ సందర్శించి చుట్టూ ప్రహరిగోడ మరియు చర్చి అభివృద్ధి పనులు నిమిత్తము తనవంతుగా ఒక లక్ష రూపాయలు భారీ విరాళాన్ని ప్రకటించారు. దీనికిగాను గ్రామపెద్దలు శ్రీ కోగంటి సత్యనారాయణ ని శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ ,పినపాక మాజీ ఎంపీపీ మైలవరం మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్ పర్సన్ శ్రీ గరికపాటి జైపాల్ ,స్థానిక సర్పంచి పోతురాజు సురేష్ , పాస్టర్ మార్కు పూడి కోటేశ్వరరావు ,సంఘ పెద్దలు వంగూరి ఆనంద్ కుమార్,మంద ప్రభుదాసు మరియు తుమ్మంద్రు విజయరాజు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని రాష్ట్ర పెర్సనలైసెడ్ ఆడప్ట్ లెర్నింగ్విభాగం నుండి డి ఐ ఎన్ చంద్రమెహన్ సందర్శించిన బృందం




**కోవెలకుంట్ల( కొలిమిగుండ్ల)ప్రజా జ్యోతి పిబ్రవరి =17 (యస్. భాస్కర్ రిపోర్టర్ )** మండల విద్యాధికారి అబ్దుల్ కలాం డి ఐ ఎన్ ఆఫీసర్ చంద్రమోహన్ విద్యార్థుల యొక్క కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పరిశీలించడం వారు ఏ విధంగా ఉపయోగిస్తున్నారు వారికి ఇంగ్లీషులో మరియు గణిత తెలుసు భాగాలలో 111 మంది విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ సర్టిఫికేషన్ అందించడం జరిగింది 30 మందికి యావరేజ్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది . ఇందులో భాగంగా కస్తూరిబా గాంధీ బాలిక విశ్వవిద్యాలయం ఎస్ఓ లక్ష్మీ సరోజను అలాగే ఇంగ్లీషు గణితం తెలుగు ఆధ్యాపకులను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంట సి అర్ పి రాజేష్ , మద్దిలేటి పాల్గొనడం జరిగింది

## నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు.

సీఐ హనుమంత్ నాయక్.



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి (పిబ్రవరి = 17 )(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల మండలం లోని గుంజలపాడు రహదారి లొ మంగళవారం సీఐ హనుమంత్ నాయక్ వాహన తనిఖీ చేపట్టారు. తనిఖీలో సరైన పత్రాలు లేని నిబంధనలు పాటించని ప్రయాణికులకు జరిమానా విధించినట్లు ఆయన తెలిపా రు. మద్యం తాగి వాహనాలు నడిపిన చో ప్రమాదాలకు గురై కుటుంబ సభ్యులు అనాధలు అవుతారని, రోడ్ల భద్రతా నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు పాల్గొన్నవారు ఏఎస్ఐ నాగరాజు కానిస్టేబులు పాల్గొన్నారు.

## రాపాక గ్రామంలో శరవేగంగా రోడ్డు నిర్మాణాలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గంలో స్తానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ నాయకత్వంలో ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా పొందూరు మండలం రాపాక గ్రామంలో సీసీ రోడ్డు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 10 లక్షల అంచనా వ్యయంతో ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్న కితప్ప వీధి , కుమ్మరి కాలనీ లలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని రహదారులు నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ నాయకత్వంలో ప్రతీ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలలో సీసీ,బీటీ రోడ్లు ,డ్రైనేజీలు ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మారుస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న తమ కాలనీలో రోడ్డు నిర్మాణం చేపట్టడంతో ఆయా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సమస్యల పరిస్కారంలోభాగంగా!... అమరావతి యాక్షన్ కమిటీ పిలుపు మేరకు!...

వి.ఆర్.ఓ,లు!...



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి)**సమస్యల పరిస్కారంలో రాష్ట్రసంఘం పిలుపులో భాగంగా స్థానిక వరరామచంద్రాపుపురం,వి.ఆర్.ఓ,లు తహసీల్దార్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపరీతమైన పనివత్తిడివల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని,పనిభారం తగ్గిచాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ పనులతో పాటు,ఇతరత్ర సచివాలయం సర్వేలు మరింత వత్తిడికి గురిచేస్తున్నాయని వివరించారు. పనివత్తి డితగ్గించాలని ఆదిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.అమరావతి,జాయింట్ యాక్షన్ కమీటీ ఇచ్చిన పిలుపుమేరకుమూడురోజులపాటు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో వి.ఆర్.ఓ,లు తదితరులు హాజరయ్యారు.

## ఐటీడీఏలో గ్రివెన్ సెల్ రద్దు



**చింతూరు ఫిబ్రవరి 17ప్రజాజ్యోతి :** నేడు ఐటీడీఏలో జరగాల్సిన గ్రీవెన్స్ సెల్ రద్దు చేసినట్లు ఐటీడీఏ పీవో శుభం నోక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలనా కారణాల దృష్ట్యా 18 ఫిబ్రవరి న ప్రజా సమస్యల పరిష్కార సమావేశం ( పి జి ఆర్ ఎస్ ) కార్యక్రమం రద్దు చేయబడినదని పిఓ తెలియజేశారు.

## నులిపురుగుల నివారణ కై చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



– సిహెచ్ ఓ హరి చందన

**దువ్వూరు,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి )** మండల పరదిలోని చిన్నసింగనపల్లె పంచాయతీ లోని చిన్నసింగనపల్లె,గొల్లపల్లె, యల్లాలుకొట్టలు గ్రామం లలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని చిన్న సింగనపల్లె సిహెచ్ఓ హరి చందన, ఏయన్ యం చంద్రకళ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. భోజనం చేసిన అరగంట తర్వాత మాత్రలు తీసుకోవాలని చిన్నారులకు తెలిపారు. ఏవైనా కారణాల వల్ల మాత్రలు తీసుకోలేకపోయిన వారికి ఈ నెల 24వ తేదీన మరల ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ యం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

–జె.కొత్తపల్లి లో
జె.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు
ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18 :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జె.కొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య7 అతిథులుగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి మరియు జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నులిపురుగుల వల్ల పిల్లలలో రక్తహీనత, బరువు తగ్గడం, అలసట, చదువులో ఏకాగ్రత లోపం వంటి ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. ఆల్బెండాజోల్ మాత్రలు సురక్షితమైనవి, ప్రభావవంతమైనవి అని పేర్కొంటూ, తల్లిదండ్రులు పిల్లలు సమయానికి మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే శుభ్రత, చేతులు కడుక్కోవడం, గోర్లు చిన్నగా ఉంచుకోవడం వంటి అలవాట్లు ఆరోగ్య రక్షణకు ఎంతగానో అవసరమని వివరించారు.చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రెండు సార్లు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది మంది పిల్లలకు ఆరోగ్య ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రల పంపిణీ సక్రమంగా జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరత్నం గారు, ఆరోగ్య పర్యవేక్షకులు జనార్దన్ పాల్గొని నులిపురుగులు ఎలా వ్యాపిస్తాయి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా చేతుల శుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.
స్థానిక సామాజిక ఆరోగ్య అధికారి మైథిలి మరియు ఏఎన్ఎం మాదవి మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హాజరు నమోదు చేసి, ప్రతి ఒక్కరికి సురక్షితంగా మాత్రలు అందించారు.
ఎంపీపీ పాఠశాల హెడ్మాస్టర్ మరియు జెడ్పీ హై స్కూల్ హెడ్మిస్ట్రెస్ భాగ్యలక్ష్మి తమ సిబ్బందితో కలిసి పూర్తి సహకారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమపద్ధతిలో కూర్చోబెట్టి, ఆరోగ్య సిబ్బందికి సహకరించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామ ప్రజలకు కూడా పేగు పురుగుల నివారణపై సందేశం అందించారు. "ఆరోగ్యవంతమైన బాల్యం -- శక్తివంతమైన భవిష్యత్తుకు బాట" అని పేర్కొంటూ, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు ఆరోగ్య కార్యకర్తలను అభినందించారు.

# కూటమిపాలనలో యధేచ్ఛగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు - రాచమల్లు



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో 2022–23 సంవత్సరంలో వైసీపీ పాలనలో అప్పటి టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్, ఆ తర్వాత ఎన్నికలకు ముందు రంగ ప్రవేశం చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి తాను అసాంఘిక కార్యక్రమాలు నిర్వహణకు సహకారం అందిస్తున్నానని, అందుకు తనకు వచ్చిన ఆదాయం తోనే దానధర్మాలు చేయడంతో పాటు తన నివాస గృహం నిర్మాణం చేశానని విమర్శించారని, వరదరాజుల రెడ్డి తాను ఎమ్మెల్యే గా గెలిస్తే ప్రొద్దుటూరు లో అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలిస్తానని చెప్పి, ఎన్నికలలో విజయం సాధించి, ప్రస్తుతం 20 నెలల కాలంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించక పోగా, నిర్వాహకుల నుండి ఎమ్మెల్యే కుమారుడు నంద్యాల కొండారెడ్డి కి డబ్బులు అందడం లేదా? అని ప్రశ్నించారు. తాను పుట్టక ముందు నుండి వున్న మట్కాతో తనకు ఏమి సంబంధమని, తమ పాలనలో మూసివేయించిన జార్జ్ క్లబ్, సుందరాచార్యుల క్లబ్ ప్రస్తుతం నడవడం లేదా? అని ప్రశ్నించారు. గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్నారు. మద్యం తమ ప్రభుత్వం ప్రభుత్వ దుకాణాల ద్వారా మాత్రమే విక్రయించి, సమయ పాలన పాటిస్తే, ప్రస్తుతం ప్రవేట్ వ్యక్తులు విక్రయించడం, బెల్ట్ షాపుల ఏర్పాటు జరగలేదా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఆ మాటలు ఏమయ్యాయో ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, నాయకులు భీముని పల్లె నాగరాజు, గుర్రం ప్రకాష్, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

# అత్తను హత్య చేసిన కేసులో అల్లుడి కి యావజ్జీవ కారాగార శిక్ష!

**రూ.10 వేలు జరిమానా!**

**2021లో ప్రొద్దుటూరు రూరల్ పరిధిలో జరిగిన ఘటన!**

**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**మంగళవారం తుది తీర్పు వెల్లడించిన ప్రొద్దుటూరు సెకండ్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి కే సత్యకుమారి**



.కేసు పూర్వాపరాలుప్రొద్దుటూరు లోని వివేకానందనగర్ కు చెందిన గ్రేసమ్మ (మృతురాలు) తన భర్తతో అభిప్రాయ భేదాల కారణంగా గత 8 సంవత్సరాలుగా శంకరాపురం గ్రామంలోని తన పెద్ద కుమార్తె వద్ద నివసిస్తూ ఉండేది.కూలి పని చేసి వచ్చిన డబ్బును ఆమెకే ఇచ్చేది. ఆమె రెండవ కుమార్తె భర్త అయిన నక్కలదిన్నెకు చెందిన సూరిబాబు (ముద్దాయి) కూడా తనకు డబ్బులు ఇవ్వాలని తరచూ గ్రేసమ్మతో గొడవపడుతూ ఉండేవాడు. 02-03-2021న గ్రేసమ్మ నక్కలదిన్నెలో ఉంటున్న రెండవ కుమార్తె ఇంటికి వెళ్ళింది.తిరిగి అల్లుడి టీవీఎస్ ఎక్సెల్ వాహనంలో శంకరాపురం గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యంలో డబ్బుల విషయమై ఆమెతో వాగ్వాదం చేశాడు. ఆమెను వాహనం పై నుంచి తోసి గొంతు నులిమి హత్య చేసి, కొర్రపాడు రోడ్డులోని టిడ్కో ఇండ్ల సమీపంలో ఉన్న ముళ్ళ పొదల్లో శవాన్ని పడవేశాడు. గ్రేసమ్మను హత్య చేసిన విషయాన్ని తన భార్యకు చెప్పాడు.ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన రూరల్ సీఐ నాగభూషణం, ఎస్ఐ లు శ్రీకాంత్, కేసి రాజు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేషనల్ డీ-వార్మింగ్ డే కార్యక్రమంలో కడప కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి



**ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** కడప నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నగరం లోని సి ఎస్ ఐ హై స్కూల్లో నిర్వహిం చిన నేషనల్ డీ-వార్మింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలు, నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ఇంట్లోని కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోని ఇతరులకు కూడా పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేసేలా విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూ పి ఎచ్ సి నాగరాజుపేట వైద్యులు డా. వరుణ్ కుమార్, ఏం ఎచ్ ఓ డా. రమేష్తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు ---కమిషనర్ కడప నగర పాలక సంస్థ

# కొత్తపల్లి పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

**సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు**



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ నందు పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మైదుకూరు రోడ్డు హనుమాన్ జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులు చేపడుతుండగా పంచాయతీ పరిధిలోని పలు కాలనీలకు మంచినీటి సరఫరా చేసే 8 ఇంచులు అలాగే ఆరు ఇంచుల పైపులైను పగలటంతో యుద్ధప్రాతిపదికన సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పైప్లైన్ మరమ్మత్తు పనులు చేపట్టారు. పంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పైప్ లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు కొత్తపల్లి పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రానున్న రోజులలో ఉత్తమ పంచాయతీగా కొత్తపల్లి ను తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు.

# కొలిమిగుండ్లలో కుక్కల బెడద



**కోవెలకుంట్ల ( కొలిమిగుండ్ల)(ప్రజా జ్యోతి పిబ్రవరి )=17 (యస్. భాస్కర్ రిపోర్టర్ )** కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాలలో కొంతకాలంగా కుక్కల బెడద తీవ్రంగా మారింది .ఆయా గ్రామంలోని వీధుల్లో వీధి కుక్కల స్వైర విహారంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా సుమారు 6000 వరకు వీధి కుక్కలు ఉన్నట్లు అంచనా. ఆయా గ్రామాల్లోని గొర్రెల కాపరుల గొర్రె పిల్లలపై దాడి చేసి చంపిన ఘటనలు అనేకం ఉన్నాయి. మరోవైపు కుక్కలు వెంబడిస్తుండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.దయ్ఉంచి పంచాయితీ అధికారులు చర్యలు తిసుకొని కుక్కల బెడద లేకుండ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు

# చింతూరు బస్ స్టాండ్.. ప్రయాణికుల ఇక్కట్లు

**అపరిశుభ్రంగా బస్టాండ్**

**బాత్రూములు అత్యంత దారుణం**

**తుప్పు పట్టిన స్తంభాలు మౌలిక వసతుల కల్పనలో**

**ఆర్టీసీ విఫలం చెందిన అధికారులు**









**చింతూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** చింతూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం అధ్వానంగా మారింది. ప్రయాణికులు కూర్చోవడానికి కూడా అవకాశం లేదు. ఈ బస్టాండ్ లోని బాత్రూములు శుభ్రం చేసే నాథుడు లేక చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించడం కష్టంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి సౌకర్యం లేక ముక్కులు మూసుకున్నా దుర్వాసన వస్తుంది. ఈ పరిస్థితి ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలు పిల్లలు వృద్ధులకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది.

స్తంభాల పరిస్థితి : చింతూరు ఆర్టీసీ బస్టాండ్ లోని స్తంభాలు తీవ్రంగా క్షీణించి తుప్పు పట్టి ఉన్నాయి ఇది బస్టాండ్ నిర్మాణం యొక్క నాణ్యతను ప్రశ్నార్థకంగా చేస్తుంది. తూర్పుగోదావరి జిల్లా ఏర్పడినప్పుడు గోకవరం డిపో మేనేజర్ ఈ బస్టాండును నిర్మాణం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా ( పాడేరు )కు బస్టాండ్ బదిలీ అయింది. ప్రస్తుతం పోలవరం జిల్లా ( రంపచోడవరం )కు ఈ బస్టాండ్ బదిలీ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర కు బదిలీ అయిన తర్వాత జిల్లాలు మారడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఆర్ టి సి అధికారులు కలగజేసుకుని ఈ బస్టాండ్ ను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు, స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారుఅధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారని కోరుదాం.

# పాటంశెట్టి సూర్యచంద్ర వ్యాఖ్యలను ఖండించిన కిర్లంపూడి మండల టీడీపీ నాయకులు

**-- జ్యోతుల నెహ్రూ,నవీన్ లను విమర్శించే అర్హత నీకు లేదు**

**-- అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**-- అవినీతి జరిగితే ఆధారాలతో చూపించు..**

**-- ఏదో పార్టీ పంచన చేరడానికే అసత్య ఆరోపణలు చేస్తున్నావ్**

**--సూర్యచంద్రపై మండిపడ్డ తెలుగు తమ్ముళ్లు**









**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** రాజకీయ మనుగడ కోసమే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూపై పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు.కిర్లంపూడి ఎంపీడీఓ కార్యాల యంలో మండల పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వీరంరెడ్డి కాశీబాబు,ఎంపీపీ తోట రవి,కాకినాడ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చదరం చంటిబాబు,జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు తదితరులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, నవీన్ ను విమర్శించే స్థాయి నీది కాదంటూ పాఠంశెట్టి సూర్యచంద్రపై ధ్వజమెత్తారు.నియోజకవర్గంలో 200 కోట్ల అవినీతి జరిగిందని సూర్యచంద్ర చేసిన వ్యాఖ్యలను ఖండించారు.ఆధారాలు ఉంటే బయట పెట్టాలని,అంతే తప్ప అవ్వాకులు చవ్వాకులు పేలితే సహించబోమని హెచ్చరించారు.జిల్లాలో పెద్ద నాయకుడిని విమర్శించి తన స్థాయిని పెంచుకోవాలని చూస్తున్నాడని,నెహ్రూ దగ్గర శిష్యరికం చేసి నేడు ఆయనపై అవినీతి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమన్నారు.నువ్వు రాజకీయం చేసుకో కానీ జ్యోతుల నెహ్రూ మీద లేనిపోని అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వారు మీడియాకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబెర్ భూపాలపట్నం ప్రసాద్,వీరవరం,కిర్లంపూడి సొసైటీ చైర్మన్లు తోట గాంధీ,కుర్ల చినబాబు,సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,సీనియర్ నాయకులు తూము కుమార్, కాళ్ళ వెంకటేష్,నీలం శ్రీను,అనుకూల శ్రీకాంత్,మూరా సత్తిబాబు,పాఠంశెట్టి కొండరాజులు, గొల్లపల్లి సూరిబాబు, గోడే దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరులో భారత్--విస్తార్ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ ప్రత్యక్ష వీక్షణ



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17:** రైతుల ప్రయోజనార్థం కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరులో ఒకటవ దశ భారత్--విస్తార్ జాతీయ స్థాయి ప్రారంభోత్సవ ప్రత్యక్ష వీక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం జైపూర్లో నిర్వహించబడింది.ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ రైతుల కోసం కృతిమ మేధస్సు ఆధారిత సమగ్ర డిజిటల్ వ్యవస్థతో పనిచేసే భారత్--విస్తార్ మొబైల్ యాప్ మరియు వెబ్ పోర్టల్‌ను అధికారికంగా ప్రారంభించారు. భారత్--విస్తార్ ప్రాముఖ్యతఈ సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా. కె. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, భారత్--విస్తార్ రైతుల కోసం రూపొందించిన ఒకే ఒక్క డిజిటల్ గేట్‌వే అని తెలిపారు.ఈ వ్యవస్థ ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాల సమాచారం, వాతావరణ సూచనలు, మార్కెట్ ధరలు, పంటల సలహాలు, ఫిర్యాదు పరిష్కార సేవలు --- వారి స్వంత భాషలో, మొబైల్ యాప్ లేదా సాధారణ ఫోన్ కాల్ ద్వారా అందుబాటులో ఉంటాయని వివరించారు.భారత్--విస్తార్ పరిష్కరించే ప్రధాన సమస్యలుప్రభుత్వ పథకాల సమాచారం విభిన్న వేదికల్లో చెల్లాచెదురుగా ఉండడంఅర్హత, దరఖాస్తు, లబ్ధి స్థితి తెలుసుకోవడంలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులువాతావరణం, మార్కెట్ ధరలు, మట్టి ఆరోగ్య సమాచారం వేర్వేరు వనరులపై ఆధారపడాల్సిన పరిస్థితిఈ సమస్యలకు భారత్--విస్తార్ ఒకే నమ్మకమైన వేదికగా పరిష్కారం అందిస్తుందని తెలిపారు. ఇది వ్యవసాయ రంగంలో లిడిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డి పి ఐలిగా, యుపిఐ తరహాలో పనిచేస్తుందని పేర్కొన్నారు.రైతులు ఉపయోగించుకునే విధానంభారత్--విస్తార్ 24 గంటలు అందుబాటులో ఉండే డిజిటల్ వ్యవసాయ నిపుణుడుగా పనిచేస్తుంది.టెక్స్ట్ ఆధారిత చాట్‌బాట్‌వాయిస్ ఆధారిత కృత్రిమ మేధస్సు సహాయకుడు 'భారతి'రైతులు 'భారతి' సేవలను మూడు మార్గాల్లో పొందవచ్చు:గూగుల్ ప్లే స్టోర్‌లో లభించే మొబైల్ యాప్ ద్వారావ్యవసాయ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌తో పాటు పి.యం.--కిసాన్, పి.యం. పంట బీమా యాప్‌లలోని వెబ్ లింక్ ద్వారా155261 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా (సాధారణ ఫోన్ల నుంచీ కూడా)దశ--1లో అందుబాటులో ఉండే సేవలుప్రధాన 10 కేంద్ర ప్రభుత్వ పథకాల సమాచారంపి.యం.--కిసాన్, పి.యం. పంట బీమా పథకం లబ్ధి స్థితి తనిఖీఫిర్యాదు నమోదు మరియు ట్రాకింగ్‌పంటలు, పశుసంవర్ధకానికి సంబంధించిన సలహాలు ఐ సి ఎ ఎ ఆర్ శాస్త్రీయ జ్ఞానంపై ఆధారిత సూచనలుపురుగులు, రోగాల హెచ్చరికలువాతావరణ సూచనలు ఐ ఏం డిమార్కెట్ ధరలు ఎ జి. మార్క్నెట్ ఆధారంప్రారంభంలో అందుబాటులో ఉన్న భాషలుచాట్‌బాట్: ఇంగ్లీష్, హిందీఫోన్ కాల్ ద్వారా 'భారతి': ఇంగ్లీష్, హిందీఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డా. ప్రశాంతి, డా. వి. శిల్పకళ, డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొనగా, 50 మందికి పైగా రైతులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓబులాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది!

**వేరుశనగ పంటను పరిశీలించి ఇనుపదాతు లోపం గుర్తించి నివారణ చర్యలు!**

**వేరుశనగ పంట పూత దశలో ఎకరానికి 2 వందల కిలోల జిప్సం వాడుకున్నట్లయితే నాణ్యమైన దిగబడులు పొందవచ్చు.**



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలం ఓబులాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్టు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులతో గ్రామ సభ ఏర్పాటు చేసి ఏపీ ఎఫ్ ఆర్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులను కోరారు. అలాగే రైతులు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయ శాఖ పథకాల గురించి సమాచారం తెలుసుకోవాలని తెలిపారు. అలాగే రైతులు రబీలో సాగు చేసిన అన్ని పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేసుకొని ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకోవాలని కోరారు. తదుపరి గ్రామంలో సాగుచేసిన వేరుశనగ పంట పొలాన్ని పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినట్లు తెలిపారు. వేరుశనగ పూత దశలో ఒక ఎకరానికి 2 వందల కిలోల జిప్సంను వాడుకున్నట్లయితే గింజ నాణ్యత మరియు నూనె శాతం పెరిగి మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. వేరుశనగ పంట పొలంలో ఇనుప ధాతు లోపం కనిపిస్తుందని దీని నివారణకు ఫెర్రస్ సల్ఫేట్ మరియు అన్నబేదిని కలిపి పిచికారి చేసుకుంటే ఈ లోపంను నివారించుకోవచ్చు అని తెలిపారు. రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించి ఎక్కువ ఆదాయం పొందాలని తెలిపారు. ముఖ్యంగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటించి పంటలు సాగు చేసుకుంటే మంచి దిగుబడులు పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు అలాగే ఇతర రైతులు గ్రామ నౌకర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చెత్తను కంపోస్ట్ యార్డ్లో వేసే విధంగా చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తాం

### జి.కొట్టాల రోడ్డు నందు ఉన్నటువంటి మ్యూనిసిపాటి వ్యర్థపదార్థాలు వేస్తున్న స్థలాన్ని పరిశీలించిన సిపిఐ బృందం



**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మున్సిపాలిటీ వారు సేకరించిన పారిశుద్ధ్య చెత్తను కంపోస్ట్ యార్డ్లో వేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, రాష్ట్ర హమాలీ యూనియన్ సహాయ కార్యదర్శి మహేష్ అన్నారు. మంగళవారంసిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జి. కొట్టాల రోడ్డు నందు ఉన్నటువంటి మున్సిపాలిటీ వ్యర్థపదార్థాలు వేస్తున్న స్థలాన్ని సిపిఐ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, రాష్ట్ర హమాలి యూనియన్ సహాయ కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ 2008 ,10 సం"లో మునిసిపాలు సంబంధించిన పారిశుద్ధమంచేత్త పట్టణంలో కొన్ని ప్రాంతా లలో వేస్తుండేవారు. కాలక్ర మేణా పట్టణం విస్తరింపడం వల్ల ఒకే చోట మునిసిపల్ పారిశుధాన్ని వేయాలని కౌన్సిల్ నిర్ణయించడంతో 2012లో తిమ్మాపురం భాగం లో ఉండు 27 ఎకరాల భూమిని ఎంపిక చేసుకుని,12వ ఆర్థిక సంఘం ద్వారా 95 లక్షలతో ఆనాటి మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు అప్పటి ఎమ్మెల్యే మధుసూ దన్ గుప్తా ఆధ్వర్యంలో కాంపౌండ్ నిర్వహించడం జరిగింది. సేకరించిన పారిశుద్ధ సత్త ను ఈ 27 ఎకరాలలో వెయ్యకుండా, కొంతమంది మున్సిపల్ అధికారులు పట్టణం దగ్గరలో ఉందని పారిశుద్ధ చెత్తనంతా జి కొట్టాల రోడ్డు ప్రక్కన వెయ్యడం జరుగుతుంది. అక్కడ రెండు మున్సిపాలిటీ రిజర్వాయివు లు, పార్కులు ,దేవాలయాలు ఉన్నాయి. ఈ వ్యర్థ పదార్థాలను అగ్గి అంటించినప్పుడు ఇంజిన్లు సూదులు కాలిపోయి గాలిలో విషవ వాయువు చేరి రిజర్వాయువు జి కొట్టాల గ్రామానికి వెళ్ళు పట్టణంలో ఉండు లక్ష 50 వేల ప్రజల కు, అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజల ఆరో గ్యాలు పాడవుతు న్నాయి. వీటి వల్ల ఎంతోమంది యాక్సి డెంట్లు కావడం జరిగింది. చనిపోవడం జరిగింది. నేటికి జరుగుతున్నాయి,ఈ విషయాన్ని మునిసిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. మునిసిపల్ అధికారులు 15 రోజుల్లో ఇటువంటి పొరపాట్లు జరగకుండా చూస్తామని పట్టణ సిపిఐ పార్టీకి హామీ ఇవ్వడం జరిగింది. కానీ నేటికీ పారిశుద్ధ చెత్తను అక్కడ వెయ్యికోకుండా, చూడలేకపో యారు. మంగళవారం సిపిఐ పట్టణ పార్టీ బృందం పరిశీలన కు వెళ్ళింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్కడ పారిశుద్ధ చెత్తను వేయికోకుండా తిమ్మాపురం లో ఉండు కంపోస్ట్ యార్డ్లో వేసే విధంగా చూడకపోతే జి కొట్టాల ప్రజలను, ఆ ప్రాంతంలో నివసించు ప్రజలను కలుపుకొని,మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని సిపిఐ పార్టీ తరపున మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనే యులు యాదవ్,ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి ఈశ్వరయ్య, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర, ఆటో యూనియన్ నాయకులు సూరి పాల్గొనడం జరిగింది.

# వ్యూహాలకు వేదిక... బాపట్లలో చెస్ పోటీలు ఘనంగా ప్రారంభం




**బాపట్ల ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువతలో మేధస్సు వికాసాన్ని ప్రోత్సహించే భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఏఏపీ లీగ్--2026లో భాగంగా జిల్లా స్థాయి చెస్ పోటీలు మంగళవారం బాపట్లలో ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో, బాపట్ల రేంజర్స్ సంయుక్త సహకారంతో ఉప్పరపాలెం రోడ్డులోని కేవీకే ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వినోద్ కుమార్ వాసుదేవ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 17 నుండి డిసెంబర్ 22 వరకు ఈ పోటీలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి. గ్లోరియా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చెస్ వంటి మేధస్సును పెంపొందించే క్రీడలు విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యాలను మెరుగుపరుస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాలో క్రీడలకు విస్తృత ప్రాధాన్యతనిస్తూ యువతకు తమ ప్రతిభను నిరూపించుకునే వేదికలను కల్పిస్తున్నదని పేర్కొన్నారు.జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద ఎత్తున నమోదు చేసుకోవడం విశేషంగా నిలిచింది. ప్రస్తుత జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన క్రీడాకారులు డిసెంబర్ 21న తిరుపతిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాన్ని పొందనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు, జిల్లా క్రీడా రాయబారి కుమారి అనురాధ, కోచ్లు, విద్యార్థులు మరియు క్రీడాభిమానులు పాల్గొన్నారు.జిల్లాలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇటువంటి పోటీలు ముఖ్య పాత్ర పోషిస్తాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# పన్నులు చెల్లించండి - పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించండి.

### - మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17,( ప్రజా జ్యోతి):** పన్ను బకాయి దారులు సత్వరమే పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం మునిసిపల్ రెవిన్యూ సిబ్బందితో పన్ను వసూలు పై మునిసిపల్ ఆఫీస్ నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శన చేస్తామన్నారు. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు అందించాలన్నారు. పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగుదలకు తోడ్పాటు ఉంటుందన్నారు. ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించక పోతే వ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామన్నారు.

తొలుత డిస్ట్రెస్ వారెంట్లు -- అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు.పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందిని,సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ సమీక్షా సమావేశం లో కమీషనర్ మేనేజర్ హరినాథ్ , రెవెన్యూ ఆఫీసర్ గంగిరెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు రఘునాథ్ రెడ్డి ,షఫీ ,మునిసిపల్ సిబ్బంది , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు వికలాంగులకంటే ఎక్కువ సకలాంగులకు అందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన దివ్యాంగులు

### ఆదుకోమని గుంతకల్లు ఆర్డీవో, తాసిల్దార్ వద్ద మొరపెట్టుకున్న దివ్యాంగులు

### - విస్మరిస్తే ఆత్మ హత్యే శరణ్యం



**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** మంగళవారం గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం నందు ఆర్టిఓ శ్రీనివాస్ కి గుంతకల్లు దివ్యాంగుల హక్కుల పోరాట సాధనా సమితి అధ్యక్షురాలు గుంతకల్లు పద్మ ఆధ్వర్యంలో దివ్యాంగులను ఆదుకోవాలని ఆర్డీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పద్మ మాట్లాడు తూ అంగవైకల్యం శాపంగా భావించకుండా ఆత్మవిశ్వాసం తో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ సమాజంలో బతుకుతున్నప్పటికీ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వికలాంగుల కంటే ఎక్కువ సకలాంగులకు అందుతున్నా యని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది.గుంతకల్లు పట్టణం లో దాదాపు 200 మంది దాకా వికలాంగులకు ఇంటి స్థలాలు లేవని ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తోనే బాడిగ ఇండ్లలో ఉండా ల్సి వస్తుందని, అలాగే అనేక మంది అంగవైకల్యంతో మంచా నికే పరిమితమై దుర్భరమైన జీవితం కొనసాగిస్తున్నారని అలాంటివారు కూడా పెన్షన్ రావడంలేదని ఈ పరిస్థితులకు అధికారులు స్పందించి దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు తోపాటు ఇంటి నిర్మాణం చేసేం దుకు కృషి చేయాలని అంగ వైకల్యంతోమంచానికే పరిమిత మైన వారిని గుర్తించి పెన్షన్ వచ్చేలా చూడాలని కోరడం జరిగింది. లేని సందర్భంలో దివ్యాంగులకు ఆత్మహత్యే శరణ్యమన్నారు. అనంతరం గుంతకల్లు మండల తాసిల్దార్ రమాదేవి కి కూడా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.శోభ, సురేంద్ర , దేవప్ప రవి బాబు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్లో యువకుడు ఆత్మహత్య -- విషాద ఘటన



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 17** పరిధిలో ఉన్న ఇందిరానగర్లో సోమవారం రాత్రి హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. నిఖిల్ (28) అనే యువకుడు తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.నిఖిల్ ఆటో డ్రైవర్గా పనిచేస్తూ జీవనం సాగి ంచేవాడు. సుమారు తొమ్మిది నెలల క్రితం తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి మరణాన్ని జీర్ణించుకోలేక రోజూ తండ్రితో తన బాధను పంచుకుంటూ, "తల్లి లేని లోటు భరించలేకపోతున్నాను... ఆమె లేకుండా బ్రతకడం ఎందుకు?" అంటూ వేదన వ్యక్తం చేసేవాడని తండ్రి కన్నీటి పర్యంతమై తెలిపారు. అయితే ఆ మాటలను సాధారణ బాధగా భావించి పెద్దగా పట్టించుకోలేకపోయినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.సోమవారం రాత్రి ఈ దారుణం జరిగినట్లు గుర్తించిన తండ్రి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్కు తరలించారు. ఈ ఘటనపై చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గమనిక: మానసిక ఒత్తిడితో బాధపడుతున్నవారు లేదా ఎవరికైనా ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయని అనిపిస్తే, దయచేసి కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా నిపుణుల సహాయం తీసుకోండి. భారత్లో సహాయక హెల్ప్లైన్లు అందుబాటులో ఉన్నాయి.

# రెవెన్యూ అధికారులకు పని భారం తగ్గించాలి: రెవెన్యూ అధికారులు

### సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన... అర్హులకు ఉద్యో గోన్నతులు కల్పించాలి

### 19 తేదీ వరకు జరిగే నిరసన కార్యక్రమం ఐక్యతతో విజయవంతం చేయాలి



**పోదూరు ( ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 17 :** రెవెన్యూ అధికారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు పోదూరు తహసీల్దారు కార్యాలయం వద్ద రోజు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించాలని, అర్హులకు ఉద్యో గోన్నతులు కల్పించాలని నినాదాలు చేశారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు మిరియాల లక్ష్మి నారాయణ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులంతా ఐక్యతతో ఈ 19వ తేదీ వరకు కొనసాగించే నిరసన కార్యక్రమాల్లో వీఆర్ఎలు, సర్వేయర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# నులిపురుగుల నివారణే ఆరోగ్య రక్షణ -- అమలాపురంలో ప్రత్యేక డ్రైవ్

### విద్యార్థులకు మాత్రల పంపిణీ -- పరిశుభ్రతపై అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్



**అమలాపురం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చేతులను, చేతుల గోళ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం, శుభ్రమైన తాగునీటిని మాత్రమే వినియోగించడం, కూరగాయలు మరియు పండ్లను శుభ్రమైన నీటితో కడిగి తీసుకోవడం వంటి అలవాట్లు పాటించాలన్నారు. పరిశుభ్రతను పాటించకపోతే నులిపురుగుల సమస్య తలెత్తి, పిల్లల్లో రక్తహీనత, అలసట, శారీరక మరియు మానసిక బలహీనతలు ఏర్పడే అవకాశముందని వివరించారు.19 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ మాత్రలు ఆరోగ్య రక్షణకు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఘన సత్యనారాయణ, కౌన్సిలర్ పిండి అమరావతి, ఉపాధ్యాయులు, వార్డ్ ఆరోగ్య కార్యదర్శులు మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# మెప్మా ఆధ్వర్యంలో హోమ్ కంపోస్టింగ్ పై అవగాహన



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17,( ప్రజా జ్యోతి):**స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా బద్వేల్ పట్టణాన్ని జీరో వేస్ట్ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం "మై గ్రీన్ బిన్" కార్యక్రమం ద్వారా హోమ్ కంపోస్టింగ్పై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి సహకారంతో 96 హోమ్ కంపోస్ట్ బుట్టలను ఉచితంగా పంపిణీ చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ, ప్రతి ఇంటిలో తడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చాలని, తద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వ్యర్థం నుండి సంపద సాధ్యమవుతుందని తెలిపారు.హోమ్ కంపోస్టింగ్ ప్రయోజనాల గురించి వివరిస్తూ తడి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చడం,ఆదాయ అవకాశాలు కల్పించడంతో పాటు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటేషన్ ఇన్స్పెక్టర్ రమణయ్య,సి.యం,యం కళ్యాణ్ బాబు,శానిటేషన్ సెక్రెటరీ లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# సుచ్ఛ రథంతో చెత్తకు విలువ... నిత్యావసరాలకు మార్గం

### - చెత్తను సమస్యగా కాకుండా అవకాశంగా మలుస్తున్న వినూత్న కార్యక్రమం

### - చెత్తను సేకరించి నిత్యావసరాలు అందజేత

### - ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్:**స్వచ్ఛాంధ్ర , స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా చెత్తను సమస్యగా కాకుండా అవకాశంగా మలుస్తూ అమలులోకి తీసుకువచ్చిన సుచ్ఛ రథం కార్యక్రమాన్ని రణస్థలం పంచాయతీలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , స్తానిక సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు నిర్వహించారు. చెత్త నుండి మంచిని తయారు చేసి ,జీవన ప్రమాణాలను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో సుచ్ఛ రథం ద్వారా ప్రజల వద్ద నుండి చెత్తను సేకరించి ,దానికి బదులుగా నిత్యవసర సరుకులు అందజేశారు. ప్రజల వద్ద ఉన్న ప్లాస్టిక్ ,పొడి చెత్త , హానికర వ్యర్థాలను తీసుకుని ,వాటికి బదులుగా రైస్ ,పప్పులు ,సబ్బులు వంటి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఇటువంటి కార్యక్రమం చేపట్టడం జిల్లా వ్యాప్తంగా చెత్త నిర్మూలనకు దోహదం చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక తీసుకువచ్చిన ఈ కార్యక్రమాన్ని అందరికీ ఉపయోగకరం అని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళలు , యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నగర ట్రాఫిక్పై ఎస్పీ వకుల్ జిందల్ క్షేత్రస్థాయి పర్యటన

### రద్దీ కూడళ్ల వద్ద ప్రత్యేక చర్యలకు ఆదేశాలు



**గుంటూరు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గుంటూరు నగరంలో ట్రాఫిక్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ద్విచక్ర వాహనంపై మంగళవారం సాయంత్రం విస్తృతంగా పర్యటించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలు, అధిక రద్దీ ఉన్న మార్గాలను సందర్శించి ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు.శంకర్ విలాస్ నిర్మాణ పనుల నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్న సమాచారం మేరకు ఎస్పీ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కంకరగుంట అండర్పాస్, గుజ్జనగుండ్ల సెంటర్, కోరిటపాడు రోడ్, ఎన్టీఆర్ స్టేడియం సర్కిల్, లక్ష్మీపురం మెయిన్ రోడ్, మదర్ థెరిస్సా విగ్రహం సెంటర్, లాడ్జ్ సెంటర్, శ్రీనగర్ మెయిన్ రోడ్, మూడు వంతెనల అండర్పాస్, కొత్తపేట శివాలయం జంక్షన్, గుంట గ్రౌండ్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, బీఆర్ స్టేడియం సర్కిల్, హిమనీ సెంటర్, ఎంబీటీ సెంటర్, ఉమెన్ కాలేజ్ సెంటర్, నాజ్ సెంటర్, రైల్వే స్టేషన్, కోర్ట్ రోడ్, ఎస్బీఐ నగరంపాలెం, జిల్లా పోలీస్ కార్యాలయం తదితర ప్రాంతాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు.రోడ్లపై ఆక్రమణలు గమనించినచో మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే తొలగించాలని ఆదేశించారు. వ్యాపార సముదాయాల ముందు వాహనాలు రోడ్లపై నిలపకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రైవేట్ బస్సులు, ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆగకుండా నిర్ణీత పార్కింగ్ స్థలాలు కేటాయించే అంశంపై సంబంధిత శాఖలతో చర్చించాలన్నారు. నగర రహదారులపై బస్సులు, ట్రావెల్స్ వాహనాలు అనియంత్రితంగా నిలిపితే జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది సమయపాలన పాటించాలని, ఎక్కడైనా రద్దీ పెరిగితే వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలకు చట్టప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సందర్భంగా నగర ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్యలు నగర ట్రాఫిక్ పరిస్థితులపై ఎస్పీకి వివరణ ఇచ్చారు.పర్యటనలో ట్రాఫిక్ డీఎస్పీ, ట్రాఫిక్ సీఐలు, ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, కొత్తపేట సీఐ వీరయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు



**నందవరం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి ):** మండల పరిధిలోని గురజాల గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా శ్రీ పార్వతీ పరమేశ్వరి వర్తిని దేవాలయంలో ఈరోజు ఉదయం ఈవో రాంప్రసాద్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉండి లో లెక్కింపు మొత్తం 2,61,265 ఇందులో టికెట్ కౌంటింగ్ 61,000, కళ్యాణ 22.350 రూపాయలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శివారెడ్డి, ఆలయ ధర్మకర్త, దేవాలయం పూజారి,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో!.. పాఠశాలల్లో!..డాక్టర్ నీలుపర్!..




### ఆయుర్వేద వైద్యురాలు స్వర్ణలత!..

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి)**అంగన్వాడీ కేంద్రాల్లో,పాఠశాలల్లో,కాలేజీల్లో, పిల్లలందరికీ ఆల్బెండ్జోల్ టాబ్ లేట్స్, చప్పరించి నమిలి మింగించామని,రేఖపల్లి పి. హెచ్. సి వైద్యురాలు,నీలు ఫర్,తెలిపారు.మంగళవారం రేఖపల్లిఆరోగ్యకేంద్రం పరిధిలో డాక్టర్ నీలుఫర్,ఆయుర్వేద వైద్యు రాలు స్వర్ణలత,ఆధ్వర్యంలో ఎన్. డి.డి,నేషనల్ డివర్మీగ్ "దే"జాతీయ నులిపురుగులు దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో హాస్టల్లో అంగన్వాడీ సెంటర్స్ లో కాలేజీ లో పిల్లందరికి ఆల్బెండోజోలు మాత్రను సప్పరించి,నమిలి మింగియటం జరిగిందని వివరించారు.మిగిలిన వారికీ ఈ నెల 24 న,మాప్ "అప్"డే రోజు మిగినవారికీ నమిలి మింగిచటం జరుగుతుంద,చెప్పారు.హ్యాండ్ వాషింగ్ గురించి ప్రతి స్కూల్స్, అంగన్వాడీలో పిల్లలుచేత హ్యాండ్ వాషింగ్ నేర్పిచటం జరిగిందని సూచించారు.ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి నిమ్మల ఎనలేని కృషి : జిన్నూరు గ్రామస్తులు

### రూ. 6.53 లక్షల వ్యయంతో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

### విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణకు ఘనసత్కారం చేసిన జిన్నూరు గ్రామస్తులు





**పోడూరు, ( ప్రజాజ్యోతి), జనవరి– 17 :** పాలకొల్లు నియోజకవర్గం లో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల సమగ్ర ప్రగతికి అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎనలేని కృషికి ఆద్యాంతం రుణపడి ఉంటామని టిడిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు జిన్నూరు గ్రామస్తులు, అన్నారు. జిన్నూరు గ్రామంలో రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మండల విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం రూ. 6.53 లక్షల వ్యయంతో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు మండల విద్యుత్ శాఖ ఏఈ వి. సత్యనారాయణకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామస్తులు ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి విశేష కృషి చేస్తున్నారని, ప్రజల సంక్షేమ అభివృద్ధి ముఖ్యంగా మంత్రి రామానాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారని, ఆయన కృషికి గ్రామస్తులు రుణపడి ఉంటారన్నారు. నాయకులు జిన్నూరు గ్రామ సొసైటీ అధ్యక్షుడు దేవళ్ల ప్రసాద్, దేవళ్ల శ్రీ రామకోటి మోహన్, గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుమత్స కాశిరాజు, కన్వీనర్ ఆచంట సాయిరామ్, ఈపి సురేష్, బుడీ కృష్ణ, వల్లూరి ధనుంజయ, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, జడ్డు సూరి, గిరిగి గోపాలకృష్ణ, గుబ్బల శ్రీరామ్,పాటి శీను, చొప్పల శ్రీనివాస్, ఎలకల శీను, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణతోనే ఆరోగ్య వంతమైన జీవితం

### – విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి) :** నులిపురుగుల నివారణతోనే ఆరోగ్యవంతమైన జీవితం ఉంటుందని వైద్యాధికారులు తెలిపారు.మంగళవారం బద్వేల్ మండలం, బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్ల నందు జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు మింగించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ నులి పురుగులు చిన్నారుల్లో రక్తహీనతకు దారితీస్తాయని, కడుపులో చేరి నొప్పి, మంట, వికారం కలుగుజేస్తాయని,దీనివల్ల ఆకలి ఉండదన్నారు.శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని,వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని, వాంతులు, మలంలో రక్తం, అతిసారం వంటి సమస్యలు ప్రబలుతాయన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రమీల,బద్వేల్ డివిజనల్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్,వైద్యాధికారులు రాజేష్ కుమార్, వినయ్ కుమార్, శ్రీనివాసులు,మండల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ శర్మ, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింహారెడ్డి ,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య ,హెల్త్ అసిస్టెంట్ వి .జనార్దన్ రావు,ఏఎన్ఎం భానుమతి,ఆశా కార్యకర్తలు సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణపట్నం శివాలయంలో అన్న లింగ ప్రతిష్ట....

### గంగమ్మ తల్లి ఉత్సవము,అన్న లింగ నిమజ్జనం..





**ముత్తుకూరు ఫిబ్రవరి 17( ప్రజా జ్యోతి )** కృష్ణపట్నం గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ కామాక్షి దేవీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం స్వామివారికి అన్న లింగ ప్రతిష్టను ఆలయ ప్రధాన అర్చకులు గూడలి సుబ్బారావు శర్మ, నగేష్ శర్మ, శైవగామ ప్రతిష్టాచార్యులు బ్రహ్మశ్రీ నూతల పార్టీ సుబ్బయ్య శాస్త్రి, వేద పండితులు శాస్త్రోక్తంగా కనుల పండుగగా నిర్వహించారు, అన్న లింగ రూపంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం నుంచే ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు తోపాటు 27 రకముల విశేష ద్రవ్యాలతో వేద పండితులు అభిషేకాలు, పలు అగ్ని హోమాలు జరిపించారు , స్థానిక యాదవ వీధి వారి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లి ఉత్సవం వైభవంగా జరిగింది, పూజా కార్యక్రమాలు అనంతరం స్వామి వారిని తప్పెట్లు,మంగళ వాయిద్యాలు, బాణాసంచా వేడుకలతో గంగమ్మ తల్లి ఉత్సవంగా బయలుదేరి పూజారులు స్వామివారిని గంగలో నిమజ్జనం చేశారు, వందలాదిమంది భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని కనుల విందుగా తిలకించారు, ఉదయం నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది శివనామస్మరణ తో భక్తులు పరవశం చెందారు, కార్యక్రమం ఏర్పాట్లను ఆలయాల ఈవో గిరి కృష్ణ చైర్మన్ మావిడాల శ్రీనివాసులు ఏర్పాట్లను దగ్గరుండి పరిరక్షించారు, అదేవిధంగా పూజ కార్యక్రమాలు అగ్ని హోమాలు నిర్వహించారు వారితోపాటు స్థానిక నాయకులు రాగాల శివ కృష్ణ కూడా పై పూజా కార్యక్రమాలకు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు, కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు కృష్ణపట్నం సివిఆర్ ఉద్యోగి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని బి. క్రిష్ణ నోహిత



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి) :** విజయవాడలో 14-02-2026 వ తేదీన విశ్వం ఎడిటేక్ అబాకస్,వేదిక్ మాథ్స్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రతిభ పోటీ పరీక్షలను నిర్వహించారు. ఆ పరీక్షల యందు సుమారుగా 900 పైబడి విద్యార్థులు పాల్గొనడం జరిగినది. బద్వేల్ నుండి శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, నెల్లూరు రోడ్ యందు చదువుతున్న విద్యార్థిని బి.కృష్ణ నోహిత రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నందుకు పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్, పాఠశాల గౌరవ సలహాదారుడు రామ్మోహన్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కాకా సుబ్రహ్మణ్యం యాదవ్ మాట్లాడుతూ మిగతా విద్యార్థులు కూడా మంచి గా చదివి మీ ప్రతిభకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గురువులకు, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు.

# మడకశిరలో టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

### మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం




**మడకశిర, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా హాస్పిటల్లోని టీబీ యూనిట్ వద్ద క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, అర్బన్ పిహెచ్సి డాక్టర్ శృతి పాల్గొన్నారు. సంగు హైటెక్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో కంది, బెల్లు, పెసర బేడలు, వేరుశనగ విత్తనాలు, శనగలు వంటి పౌష్టికాహారం రోగులకు అందజేశారు. డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ, రెండు వారాలకంటే ఎక్కువ దగ్గు, గళ్ళతో రక్తం పడడం, తరచుగా జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో గళ్ళ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలపాటు ఉచిత చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్షయ రోగులకు నెలకు ?1000 ఆర్థిక సహాయం అందజేయబడుతుందని, మొత్తం చికిత్స కాలంలో ?6000 లభిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ రాము, డిపిసి మల్లికార్జున, పిపిఎం కోఆర్డినేటర్ నాగేంద్ర, ఎస్టిఎస్ సాయి కృష్ణ, ఎస్ టి ఎల్ ఎస్ శశిధర్, ఎం పి హెచ్ ఎ రమేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

# బద్వేలు పట్టణంలో మౌళిక సదుపాయాలు మెరుగుపరచాలి




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) :** మంగళవారం నాడు బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి సభ్యుల సమావేశంలో అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బద్వేలు మునిసిపాలిటీ ఏర్పడి 15 సంవత్సరాలు జరిగినా నేటికీ పట్టణం లోగల ప్రజలకు మౌళిక సదుపాయాల పూర్తిగా అందలేదని,శానిటరీ వర్కర్ల సంఖ్య పెంచి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని,యన్.జి.ఒ కాలనీలో ఉన్న పబ్లిక్ పర్పస్ 96 సెంట్లలో పార్కు,లైబ్రరీ చెన్నంపల్లె వద్ద స్టేడియం ఏర్పాటు చేయాలన్నారు.ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ.అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ పట్టణం లోని వీధుల రోడ్ల ఆక్రమణలకు గురవుతున్నాయని, రోడ్ల గుంతలు పడి,డ్రైనేజీలు లేక వాహనదారులు, పాదచారులు అనేక ఇబ్బందులకు, ప్రమాదాలకు గురవుతున్నారని, పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ప్రజలు టైఫాయిడ్ లాంటి దోమకాటు జ్వరాలతో బాధపడుతున్నారని సంబంధిత అధికారులు వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని మైన్ రోడ్లలో సాయంత్రం 5 గంటల తర్వాత ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉన్నదని ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా సంబధిత అధికారులు చర్యలు చేపట్టాలని, పట్టణానికి మధ్యలో ఉన్న నాగులచెరువును మధ్యలో బుద్ధ విగ్రహాన్ని ఏర్పాటుచేసి వినోద పర్యాటక చెరువుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవాధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, కోశాధికారి పాలేటి శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, గనుమంతు రాజేష్ కుమార్, సాయి సరిత స్కూల్ కరస్పాండెంట్ రాము బిసి సంఘం నాయకులు వాకారామయ్య టెలిఫోన్ బాలయ్య చిన్న కేశం పల్లెమాజీ సర్పంచ్ రమణయ్య షేక్ మాహీర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# కిరాక్ ఆర్పీ వ్యాఖ్యల వెనుక కూటమి నేతల ప్రోత్సాహం బొత్సకు క్షమాపణ చెప్పాలి : చిట్టిబాబు.



**పోడూరు ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి న్యూస్ :** వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై కమెడియన్ కిరాక్ ఆర్పీ చేసిన వ్యాఖ్యలు అత్యంత దురుద్దేశపూరితమైనవని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం సంయుక్త కార్యదర్శి మామిడిశెట్టి చిట్టిబాబు తీవ్రంగా ఖండించారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడిగా బొత్సకు ఉన్న పేరు ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే ఈ వ్యాఖ్యలు జరిగాయని అన్నారు.ఇటీవల అనారోగ్య కారణాలతో బొత్స మాటల్లో స్పష్టత లోపించిన పరిస్థితిని వ్యంగ్యంగా, వెటకారంగా చూపడం అమానుషమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనారోగ్యం అనేది ఎవరికి అయినా వచ్చే పరిస్థితి అని, దానిని హేళన చేయడం మానవత్వానికి విరుద్ధమని తెలిపారు.కూటమి నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అలాగే సకల శాఖల మంత్రిగా నియంతలా వ్యవహరిస్తున్న నారా లోకేష్ వంటి నేతలు ఇలాంటి వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారని చిట్టిబాబు ఆరోపించారు. వారి అండదండలతోనే కిరాక్ ఆర్పీ, సీమ రాజా వంటి వారు హద్దులు దాటి, అదుపు లేకుండా మాట్లాడుతున్నారని ఘాటుగా విమర్శించారు.ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉన్నాయని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే కిరాక్ ఆర్పీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే బొత్స సత్యనారాయణకు ఆర్పి బహిరంగ క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు.ఎవరైనా వ్యక్తిగతంగా దూషణలకు దిగితే ప్రజలు తగిన సమయంలో తగిన సమాధానం ఇస్తారని హెచ్చరిస్తూ, ఇలాంటి వ్యాఖ్యలు ఇకపై పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని చిట్టిబాబు సూచించారు.

# గుడిబండ మండలంలో ఎంటీఎస్ ఉపాధ్యాయుల ఆవేదన





**గుడిబండ, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 17: సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:** గుడిబండ మండలంలోని ఎంటీఎస్ ఉపాధ్యాయులు రాష్ట్రవ్యాప్తంగా తమ సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి వినిపించారు. తక్కువ వేతనాలు, అధిక పనిభారం, దూర ప్రాంత బదిలీలు, విధి నిర్వహణలో ప్రమాదాలు, మరణాలు వంటి సమస్యలతో తమ జీవితం కష్టసాధ్యమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన సమస్యలురెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే పనిభారం ఉన్నా, వేతనం మాత్రం తక్కువగా ఉండటం. హెచ్ఆర్ఏ, డిఏ, ఇతర అలవెన్సులు ఇవ్వకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు పెరగడం. సొంత మండలాల్లో కాకుండా 200--250 కిలోమీటర్ల దూరంలో విధులు చేయాల్సి రావడం వల్ల కుటుంబ జీవితం దెబ్బతినడం. విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలు, గుండెపోటుతో పలువురు మృతి చెందడం.మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి సాయం అందించకపోవడం.ఉపాధ్యాయుల డిమాండ్లు రెగ్యులర్ ఉపాధ్యాయుల మాదిరిగానే హెచ్ఆర్ఏ, డిఏ, అలవెన్సులు కల్పించాలి .వేతనాలను పెంచి జీవనోపాధి సులభం చేయాలి. సొంత మండలాల్లోనే విధులు చేసే అవకాశం కల్పించాలి.రిటైర్మెంట్ వయసును 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచాలి.మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలి. ఉపాధ్యాయుల ఆవేదన ఎంటీఎస్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ, "ప్రభుత్వం మాకు తక్కువ జీతం ఇస్తూ, ఎక్కువ పనిభారం వేస్తోంది. దూర ప్రాంతాలకు బదిలీ చేసి కుటుంబాలను దూరం చేస్తోంది. ప్రమాదాల్లో మృతి చెందిన మా సహచరుల కుటుంబాలను ఆదుకోవడానికి మేమే చందాలు వేసి సహాయం చేస్తున్నాం. ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి" అని విన్నవించారు. పరిస్థితి తీవ్రతమడకశిర నియోజకవర్గంలోని గుడిబండ, అమరాపురం, ఆగలి, రోళ్ళ మండలాల్లో దాదాపు 250 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. చాలామంది పుట్టపర్తి, కదిరి, ధర్మవరం వంటి పట్టణాల నుంచి వచ్చి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారు తెలిపారు.

## ఈనెల 22న నిర్వహించే బిసి సింహ గర్జన మహాసభకు బీసీలంతా తరలిరావాలి

బీసీవై పార్టీ నియోజకవర్గ కన్వీనర్ :గొంప శివకుమార్ యాదవ్



**కాకినాడ జిల్లా: ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** అమరావతి రాజధాని ప్రాంతంలో బీసీలకు వేయి ఎకరాల భూమిని కేటాయించాలని బీసీవై పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కన్వీనర్ గొంప శివకుమార్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మం గళవారం శివకుమార్ పెద్దిపాలెం, రౌతుపాలెం, పెద్ద శంకర్ల పూడి, లంపక లోవ గ్రామాలలో పర్యటించి బీసీ నాయకులు,కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీలను ఆదుకునేందుకు బీసీ రక్షణ చట్టం చేస్తామన్నా కూటమి ప్రభుత్వం వెంటనే ఆ చట్టాన్ని అమలులోనికి తీసుకువచ్చి బీసీలను ఆదుకోవాలని కోరారు.బీసీ కులాల కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని,బీసీ రక్షణ చట్టాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 22 తేదీన విజయవాడ నాగార్జున యూనివర్సిటీ సమీపంలో జరిగే బీసీ సింహ గర్జన మహాసభకు బీసీలు అంతా తరలిరావాలని ఆయన కోరారు.

## డ్రోన్ సహాయంతో దాడులు నిర్వహించి 6 మంది పేకాటరాయుళ్లను అరెస్టు

16,600/- రూపాయలు మరియు 52 పేక ముక్కలను స్వాధీన



**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు గుంతకల్లు డీయస్పీ శ్రీనివాస్ సూచనల మేరకు గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ మనోహర్ మరియు యస్సై కళ్యాణ్ ఆధ్వర్యంలో గుంతకల్లు టౌన్, మోదీనాబాద్ సమీపంలోని కంపచెట్లు గల బయలు ప్రదేశంలో పేకాట ఆడుతున్నారని డ్రోన్ సమాచారం మేరకు గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు డ్రోన్ సహాయంతో దాడులు నిర్వహించి 6 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 16,600/- రూపాయలు మరియు 52 పేక ముక్కలను స్వాధీన పరచుకో వడం అయినది. సీ ఐ మనోహర్ మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలు మట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ లాంటి ఎలాంటి సమాచారం తెలియజేసిన సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలు జరిపే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,డ్రోన్ సహాయంతో ఎక్కడ నేరాలు చేసినా పసిగట్టడం జరుగుతుందని సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు వన్ టౌన్ యస్సై కళ్యాణ్ సిబ్బంది మరియు డ్రోన్ ఆపరేటర్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.

## సామాజిక సేవలో ఆలమూరు కెనరా బ్యాంక్.

దత్తత గ్రామమైన ముత్తలూరులో రూ.10 లక్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్స్, సోలార్ లైట్లు ఏర్పాటు



**రుద్రవరం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** న్యూస్ రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామంలో కెనరా బ్యాంక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత (జూ=) కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు మినరల్ వాటర్ ప్లాంట్స్ ను కెనరా బ్యాంకు తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ పాండురంగ మిధ మిథంతాయ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ బ్యాంకు సామాజిక బాధ్యత పథకంలో భాగంగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి దత్తత తీసుకొని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ముత్తలూరు గ్రామంలో కూడా సోలార్ లైట్లు, మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తమ బ్యాంకు ద్వారా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎన్నో గ్రామాలలో ఇలాంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ కర్నూలు ఏజీఎం సుశాంత్ కుమార్ మాట్లాడుతూ సి ఎస్ ఆర్ కింద ముత్తలూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. వీటి యొక్క నిర్వహణను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నిర్వహణ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి, కెనరా బ్యాంక్ ఆలమూరు శాఖ మేనేజర్ సందీప్, డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్, గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి, లింగమూర్తి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడు సంవత్సరాల చిన్నారి రుషిక ప్రియను అత్యంత దారుణంగా హత్య చేసిన మానవమృగానికి కఠినాతి కఠిన శిక్ష విధించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్



**అన్నమయ్య జిల్లా ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం నీరుగట్టువారిపల్లి లో ఏడు సంవత్సరాల చిన్నారి రుషిక ప్రియా ను హత్య చేసిన మానవమృగాన్ని కఠినంగా శిక్షించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.హత్య జరిగిన ప్రాంతంలో ప్రజలతో కలిసి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసిన ఈ అమానుష ఘటన దేశంలో మహిళలు, చిన్నారులకు భద్రత ఎంత దయనీయ స్థితిలో ఉందో స్పష్టంగా చూపుతోందన్నారు. ఏడేళ్ల చిన్నారి పై ఇలాంటి దారుణానికి పాల్పడిన నేరస్తుడిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని, తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారణ పూర్తి చేసి, గరిష్ట శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం జరిగేలా ఆర్థిక సహాయం, చట్టపరమైన మద్దతు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కఠినమైన చట్టాలు అమలు చేయడంతో పాటు, మహిళలు--చిన్నారుల రక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నేరస్థుడికి తగిన శిక్ష పడే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని, ప్రజలంతా ఈ దారుణ ఘటనను ఖండిస్తూ న్యాయానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.

## సత్తా దాటిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల

--జేఈఈ అంటే బీరం – బీరం అంటే జేఈఈ



**ఫిబ్రవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** కడప జిల్లా, ఖాజీపేట మండలం బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు నేడు విడుదలైన జేఈఈ మెయిన్స్ మొదటి ఫలితాల్లో 17 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ చూపించి ఫలితాల్లో మంచి శాతాన్ని సాధించారు.ఈ అద్భుతమైన గెలుపు సాధించిన విద్యార్థులు వరుసగా టాప్ స్కోర్లు: 99.83 --్. వరుణ్ సందేశ్ 99.61 -- షేక్ మోహమ్మద్ ఫైజాన్ 99.52 -- ఎం. వెంకట కార్తీక్ 99.28 --్.ౢా. కృష్ణ చైతన్య 98.79 -- భరత్ సాయి 98.31 -- +. వెంకట జేష్వాంత్ 98.18 -- శ్యామ్ 98.10 -- మోజిత్ 97.79 -- విజయేశ్వర్ 97.68 -- ప్రణీత్97.68 -- ప్రశాంత్ 97.37 -- ౢా భావన 97.30 -- నాగ సాయి చరణ్ 97.29 -- నితీష్ 96.72 -- సిద్ధార్థ 96.43 -- ఓబుల రెడ్డి 96.00 -- భార్గవివరుసగా గెలుపు సాధించి బీరం విద్యా సంస్థల పేరును రాయలసీమ,ఆంధ్రప్రదేశ్ కాకుండా భారతదేశం అంతటా మారుమ్రోగేలాచేశారు.ఈగెలుపునుపురస్కరించుకొని బీరం విద్యాసంస్థల అధినేత మరియు కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అయిన బీరం సుబ్బారెడ్డి . చైర్పర్సన్ సరస్వతమ్మ .మాట్లాడుతూ మా విద్యార్థుల యొక్క గెలుపును మేము ముందుగానే ఊహించడం జరిగిందని ఎందుకంటే బీరం కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ,శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయుల పట్ల మాకున్న విశ్వసనీయత, నమ్మకం అటువంటిదని అన్నారు. మరియు గెలుపు సాధించిన వారు అడ్వాన్స్ లో కూడా ఇంకా మంచి ర్యాంక్స్ సాధించి దేశంలో గొప్ప గొప్ప కళాశాలలో ఐఐటి, ఎన్ఐటి లలో సీట్లు సాధించి విద్యను అభ్యసిస్తారు అన్నారు. వీరే కాకుండా మిగిలిన విద్యార్థులు కూడా మంచి ఫలితాన్ని సాధించడం జరిగిందని వారు ఈ సందర్భంగాతెలియజేశారు.ఈ విజయోత్సవంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జేఈఈ మెయిన్స్ లో రాయలసీమలోనే అత్యధిక సీట్లు సాధించే ఏకైక కళాశాల బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల అని అది బీరం విద్యార్థులకే సాధ్యమన్నారు. భవిష్యత్తులో జేఈఈ అంటే బీరం.బీరం అంటే జేఈఈ అనే పేరుచిరస్థాయిగా నిలిచిపోతుందని వారు విద్యార్థులను ప్రశంసించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత. కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ కు ఒక కాలేజీలోనే కాదు పాఠశాల స్థాయి నుండి కూడా విద్యార్థులకు ఐఐటి,యన్ టి పరీక్షలకు బీరం విద్యాసంస్థల్లో ఒక సమగ్రమైన ప్రణాళికతో విద్యార్థుల స్థాయిని బట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అందువలన విద్యార్థులకు ఇంటర్మీడియట్ జేఈఈ లో సులభతరంగా ర్యాంకులు సాధించడం జరుగుతుందన్నారు.ఐఐటి రంగంలో రాణించిమీగొప్పఆశయాలను,కలలను సార్ధకం చేసుకోవాలని ప్రతి విద్యార్థికి బీరం శ్రీధర్ రెడ్డి పాఠశాల మరియు కళాశాల ఒక అద్భుతమైన వేదిక అనిఅన్నారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయ ఫలాలను అందుకోవడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ అధికారిక యాప్ మై టిడిపి యాప్ ను ఘనంగా ప్రారంభించిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** మై టిడిపి యాప్ ద్వారా కార్యకర్తలు ,మరియు ప్రజలకు కలిగే ప్రయోజనాలను విపులంగా వివరించారు.ఈ యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు, ముఖ్య ప్రకటనలు తక్షణమే అందుబాటులో ఉంటాయి.స్టేటు టు బూత్ , లీడర్ టు కేడర్ రాష్ట్రస్థాయి మరియు నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై అప్డేట్స్ సులభంగా తెలుసుకోవచ్చు.ప్రజల సమస్యలను నేరుగా సిబిఎన్ కనెక్ట్ ద్వారా నమోదు చేసి పరిష్కారం పొందే అవకాశం ఉంటుంది.కార్యకర్తలతో సమన్వయం మరింత బలపడుతుం ది.పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వ సందేశాలు అందరికీచేరువవుతాయి. మంత్రివర్యులు, రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో పార్టీ మరియు ప్రజల మధ్య వారధిగా ఈ అధికారిక యాప్ పనిచేస్తుందని, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ యాప్ పార్టీ బలోపేతానికి మరియు ప్రజసేవకు ఒక కొత్త దిశగా నిలుస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలోఐ టిడిపినియోజ కవర్గఅధ్యక్షుడు నాగభూషణరెడ్డి మరియు మహేంద్రనాయుడు , చెన్నూరు బాబు గారు మండల ఐటీడీపీ సభ్యులు రామయ్య, గణేష్ గారు, నియోజకవర్గ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బీటీ రోడ్డును పరిశీలించిన టిడిపి యువ నాయకులు శ్రీ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**రాయచోటి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలోని మాధవరం గ్రామం, కంచరపల్లె లింకు రోడ్డు నుండి పాలెంవాండ్లపల్లె వరకు బీటీ రోడ్డు దాదాపు 1కోటి 03 లక్షల వ్యయం తో బీ టీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది..ఈ బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఎలా జరుగుగుతున్నాయో పరిశీలించి, నాణ్యత విషయం లో ఎక్కడ కూడా రాజీ పడకుండా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించిన టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు మరియు టిడిపి నాయకులు సారథి రాజు తదితరులు పాల్గొన్నారు

## చీడిపేట దళితవాడ స్మశానవాటికకు సీసీ రోడ్డు - నెరవేరిన దళితుల కళ



**జి సిగడాం,ప్రజాజ్యోతి న్యూస్ :**ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు ఆదేశాలతో జి సిగడాం మండలం వాంద్రంగి పంచాయతీ పరిధిలోని చీడిపేట దళితవాడ స్మశానవాటికకు వెళ్ళే రహదారిలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని మంగళవారం నాడు ప్రారంభించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ,మాజీ సర్పంచ్ బూరాడ వెంకట రమణ ప్రోద్బలంతో సర్పంచ్ సాకేటి నాగరాజు కృషి ఫలితంగా ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ నాయకత్వంలో ప్రతీ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాల్లో సీసీ రోడ్డు ,డ్రైనేజీల పనులు శరవేగంగా జరుగుతున్నాయి.స్మశాన వాటికకు చేరుకునే మార్గం సౌకర్యంగా మారడంతో దళితవాడ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## టిఎం రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**గుంతకల్లు ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమాడుగుల గ్రామం నందు ఎమ్మార్పీఎస్ నాయకుడు టిఎం రమేష్ ను హత్య చేసిన దోషులకు చట్టబద్ధంగా శిక్షించే వరకు టీఎం రమేష్ కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం మందకృష్ణ మాదిగ బొందిమాడుగుల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులతో కలిసి పర్యటిం చి, రమేష్ తల్లిదండ్రులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వై.కే. విశ్వనాథ మాదిగ, ఎమ్మార్పీ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర పోగుల సురేష్ కుమార్ మాదిగ, కర్నూలు జిల్లా అధ్యక్షులు సుభాష్ మాదిగ, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు తలారి వెంకటేష్ మాదిగ, నంద్యాల,కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు వివిధ మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాపురం మండల డీలర్ల సమావేశం



**రామాపురం ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం ఎమ్మార్వో ఆఫీస్ నందు రేషన్ షాప్ డీలర్ల సమావేశం జరిగినది.ఈ సమావేశంలో రామాపురం ఎమ్మార్వో మరియు ఎన్ఫోర్స్మెంట్ డీటీ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి డీలరు65 సంవత్సరములు నిండిన వృద్ధులకు తప్పనిసరిగా ఇంటి వద్దకు రేషన్ చేర్చవలెను కార్డు దారునికి ప్రతి డీలరు అందుబాటులో ఉండాలి అని మండల ఎమ్మార్వో వెంకటేశ్వర్లు మరియు ఎన్ఫోర్స్మెంట్ డీటీ. వెంకట్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్. వెంకటేశ్వర్లు,డిటి వెంకట్ రెడ్డి. డిప్యూటీ తహసిల్దార్ కృపావతి,మండల ఎంఆర్ఐ. సమద్ ఖాన్,రామాపురం డీలర్ల సంఘం అధ్యక్షుడుచాన్ బాషా మరియు డీలర్లు పాల్గొన్నారు.

## మదనపల్లి చిన్నారి రిషిక ప్రియ హత్య అత్యంత అమానుషం! హంతకులను కఠినంగా శిక్షించాలి

రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు



**మదనపల్లి ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** మదనపల్లి టౌన్ నీరుగట్టుపల్లెలో నిన్న రాత్రి జరిగిన ఏడేళ్ల చిన్నారి రిషిక ప్రియ హత్యోదంతం అత్యంత హేయమైన చర్య అని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ప్రసాద్ బాబు గారు చిన్నారి తండ్రి గోపినాధ్ గారిని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర పోస్టుమార్టం జరుగుతున్న సమయంలో వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "పసిపాపను హత్య చేసి డ్రమ్ములో దాచడం మనుషులు చేసే పని కాదు. ఇది సమాజానికే సిగ్గుచేటు. ఇటువంటి కిరాతకుడికి చట్ట ప్రకారం కఠినమైన శిక్ష పడేలా ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనకడుగు వేయబోమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ పరామర్శలో పలువురు టీడీపీ నాయకులు శ్రీ రామ్ చినబాబు గారు , దొరస్వామి నాయుడు గారు , ఖాదర్ ఖాన్ గారు, షంశీర్ గారు , మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బండలాగుడు పోటీలు

ప్రారంభించిన తెదేపా నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** హత్యరాల కామాక్షి త్రేతేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు పేర్కొన్నారు .మంగళవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా హత్యరాల నందు నిర్వహించిన బండలాగుడు పోటీలను ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు హాజరై అట్టహాసంగా ప్రారంభించారు.వృషభరాజముల పోటీలను తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరాగా,పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హత్యరాల మాజీ చైర్మన్ పూల నరసింహులు,మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నేసుబ్బ నరసయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పూల బాలాజీ,ఆలయ డైరెక్టర్లు,గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను పగడ్బందీ ఏర్పాట్లతో నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు



**మదనపల్లి, ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** ఇంటర్ మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధికారులను ఆదేశించారు.ఈ నెల 23 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థి దశలో ఇంటర్ మీడియట్ ఎంతో కీలకమని, పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు, తప్పిదాలు జరగకుండా అన్ని రకాల జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభమై 24 మార్చి వరకు జరుగుతాయని డిఆర్ఓ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటలు వరకు జరుగుతాయని చెప్పారు. మొదటి సంవత్సర పరీక్షలకు 14,607 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 13,328 మంది బ్యాక్ లాగ్ 615 మంది మొత్తం 28,550 మంది హాజరవుతారని చెప్పారు. మొత్తం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిది గంటలకల్లా చేరుకొని విధంగా చూడాలని, పరీక్ష సమయం తొమ్మిది గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లో అనుమతించబడదని, అలాగే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పరీక్ష కేంద్రంలో అనుమతించారని తెలిపారు. ప్రతి ఒక్క పరీక్షా కేంద్రం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే తెలియజేయుటకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ నెంబర్ 9866112750 కు తెలియజేయవచ్చునని తెలిపారు.పరీక్షా కేంద్రాలవద్ద 163 సెక్షన్ విధించాలని, జెరాక్స్ షాపులను మూసివేయాలని చెప్పారు.విద్యార్థులు ఇబ్బంది పడకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులను కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేందుకు వీలగా ఆర్‌టిసి బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష నిర్వహించే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, పారిశుధ్యం, త్రాగునీటి వసతుల కల్పనను పంచాయితీశాఖ, మున్సిపాల్టీలు పర్యవేక్షించాలని సూచించారు. కేంద్రాలవద్ద పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రతీ పరీక్షా కేంద్రంవద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ కేంద్రంవద్దా సిట్టింగ్ స్క్వాడ్ తోపాటు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మీడియట్ పరీక్షలకు సంబంధించిన విద్య, పోలీస్, రవాణా, విద్యుత్తు, వైద్య,పోస్టల్, మున్సిపాలిటీ, పంచాయతీ రాజ్ తదితర శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటి మరియు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి రవి, డీఈవో సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ ఉత్తన్న, మున్సిపల్ శాఖ డి వై ఈఈ పి శ్రావణి,డిపిఎమ్ఓ రమేష్ బాబు, ఆర్టీసీ డిఎం ఎం. వి. ఆర్. రెడ్డి, ఇన్స్పెక్టర్ రామాంజనేయులు, పోస్టల్ అధికారిని నీలిమ పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,